VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం ** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15, సంచిక 321] విజయవాడ 24—2—1966 గురువారం [4 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

Deputy Director
Information
Public Relations,
Govt. of Andhra Pradesh
HYDERABAD.
702212

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామగుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మాగాపురం, కర్నూలు జిల్లా

ఉత్సాహకర వాతావరణంలో రాష్ట్ర రైతుమహాసభ ప్రారంభం

రాష్ట్రం నాల్గు చెరగుల నుండి వందలాది రైతు ప్రతినిధులు తాడేపల్లిగూడెం ఆగమనం

శాస్త్రి అకాల మరణంపట్ల సానుతాపం వ్యక్తంచేస్తూ సభ ప్రారంభంలో తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23

అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో రాష్ట్రం నాల్గు మూలలనుంచి వచ్చిన వందలాది ప్రతినిధులతో, ప్రేక్షకులతో ప్రత్యేకంగా నిర్మించిన రైతునగర్‌లో నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రప్రదేశ్ చతుర్థ రైతు మహాసభ ప్రారంభ మయ్యింది.

ప్రారంభంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అకాల మరణం పట్ల సంతాపం వెలిబుచ్చుతూ మహాసభ తీర్మానం ఆమోదించింది.

పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన వీర సైనికులకు, ఆఫీసర్లకు జోహార్లు అర్పించుతూ మరో తీర్మానం చేసింది.

అఖిల భారత రైతుసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ యన్. ఏ. పటులేకర్, బీహార్ రైతు ఉద్యమ నిర్మాత శ్రీ కార్యానంద శర్మ, అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు శ్రీ హెచ్. జె. భాభా, సింగరేణి కాలరీస్ కార్మిక నాయకుడు శ్రీ టి. బి. విఠల్‌రావు, శ్రీకాకుళం రైతు ఉద్యమ నిర్మాత శ్రీ మాచర్ల పద్మనాభం, గుంటూరుజిల్లా రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ వెంకట్రాఘయ్య ప్రభృతుల మరణాలపట్ల సానుతాపాన్ని వ్యక్తంచేస్తూ మహాసభ ప్రారంభంలో వేర్వేరు తీర్మానాలను ఆమోదించింది.

మహాసభ సంరంభం తాడేపల్లిగూడెం పట్టణంలో ఎక్కడచూసినా కన్పిస్తోంది. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ రెడీనీ, బానర్లు, తెరలు, తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు.

రైళ్ళలోను, బస్సులలోను వస్తున్న ప్రతినిధులను ఆహ్వానించటం కోసం తిరుగుతున్న వాలంటీరు దళాలతో రైలు స్టేషన్, బస్ స్టాండ్ ప్రాంతం హడావుడిగా వుంది. ఇంకా దూర ప్రాంతాలనుంచి ప్రతినిధులు వస్తూనే వున్నారు.

ఇప్పటికి 18 జిల్లాల నుండి ప్రతినిధులు వచ్చారు.

ప్రతినిధులుగా వచ్చిన ప్రముఖుల్లో శ్రీయుతులు రావి నారాయణరెడ్డి, శ్రీ బద్దల ఎల్లారెడ్డి వై. ఈశ్వరరెడ్డి, వాసిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు వున్నారు.

మెదక్‌జిల్లా సంగారెడ్డి, జహీరాబాద్, నరసపూర్ నుండి 80 మంది ప్రతినిధులు ప్రత్యేక బస్సుల్లో మహాసభాస్థలికి చేరుకున్నారు.

నిడ్దివేట, మెదక్‌నుంచి మరో బస్ మార్గ మధ్యలో వున్నట్లు ఆహ్వాన సంఘానికి వార్త అందింది.

అన్ని జిల్లాలకంటె ఖమ్మం, నల్గొండల నుంచి పెద్ద ప్రతినిధి వర్గాలు వచ్చాయి.

మహాసభకు రాష్ట్ర నలుమూలలనుండి వచ్చిన వందలాది ప్రతినిధులలో శ్రీ బస్వా రెడ్డి శంకరయ్య (నెల్లూరుజిల్లా) కోడుగంటి గోవిందరావు (విశాఖ) శ్రీ గురవారెడ్డి(మెదక్) వెంకట్రామరెడ్డి (కడప) శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు, శ్రీబొక్కారావు(కరీంనగర్) శ్రీటి. రామరెడ్డి, జి. గోపాలరెడ్డి (వరంగల్) కె. గోపాలరావు (మహబూబ్‌నగర్) వై. స్వామిరెడ్డి(కర్నూలు) నాతాని వెంకటస్వామి పి. కోటేశ్వరరావు (గుంటూరు జిల్లా) అడుట్ల కమలాదేవి (నల్గొండ), యమ్. అచ్చియనాయుడు, పి. ప్రసాద్ (శ్రీకాకుళం) తదితరులు వున్నారు.

కొవ్వూరు తాలూకా కాంగ్రెస్ నాయకులు శ్రీ గెడా రమానాయకులు కూడా వున్నారు.

మహాసభకు వచ్చిన మహిళా ప్రతినిధుల్లో సుశీలాదేవి (నల్గొండ) శ్రీమతి మాణిక్యమ్మ (వరంగల్) శ్రీమతి పాపమ్మ (కరీంనగరు) వున్నారు.

మహాసభ ప్రారంభకులు అఖిలభారత రైతుసంఘ ఉపాధ్యక్షులు, తమిళనాడు రైతు నాయకులు అయిన శ్రీ మనలి కందస్వామి, రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. విశ్వనాథపుగారు నిసర్గాత్రి 10 గంటలకు తాడేపల్లిగూడెం స్టేషన్‌లో దిగగానే వారికి జయ జయ ధ్వనాలతో రైతు ఏతాకాలతో ఘన స్వాగతం యిచ్చారు.

హైద్రాబాద్ - పూరీ ఎక్స్‌ప్రెస్ తెలంగాణా జిల్లాలనుండి హైద్రాబాద్‌నుండి పలువురు ప్రతినిధులు ఇక్కడకు చేరారు.

మహాసభ జరిగే రైతునగర్ ఆకర్షణీయమైన 45 అడుగుల ఎత్తుగల ప్రధానద్వారం, ఇంకా ఇతర ద్వారాలు రూపొందించబడినవి.

ఆంధ్రరాష్ట్ర రైతుఉద్యమాన్ని తీర్చిదిద్దిన కీ॥ శే॥ కొమ్మారెడ్డి సత్యనారాయణ, పశ్చిమ గోదావరి జిల్లా జాతీయోద్యమ ప్రముఖులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

శ్రీ రావి నారాయణరెడ్డి
(మహాసభాధ్యక్షులు)

రైతు నాయకులు సర్దార్ దండు నారాయణరాజు, 1948-50 నిర్బంధకాండలో పోలీసుల హింసా కృత్యాలకు గురైన అమర వీరుడు శ్రీ కలిదిండి సూర్యనారాయణరాజు, కొవ్వూరు తాలూకా పెండ్యాల లంక రైతుల ఉద్యమంలో ప్రముఖ పాత్రవహించి 1950లో పోలీసు కాల్పులకు గురై ఆత్మ బలిదానమొనరించిన దేవరకొండ సుబ్బారావుగార్ల పేరిట నాల్గు ద్వారాలను ఏర్పరచారు.

పాక్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి అసువు అర్పించిన వీరయోధుడు అబ్దుల్ హమీద్ పేరిట మహాసభ హాలు నిర్మించారు.

నేడు ఆంధ్ర రైతాంగాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలిపే నినాదాలతో మహాసభ ఆవరణలో, పట్టణమంతటా బోర్డులు అలంకరించారు.

రైల్వే స్టేషన్‌నుండి రైతునగర్ వరకు వెళ్ళే ప్రధానమార్గమంతా మహాసభకు వచ్చే నాయకులకు, ప్రతినిధులకు స్వాగతం యిస్తూ బ్యానర్లు, రైతుజెండాలు అలంకరించారు. పట్టణంలో మహాసభ సంరంభం రాత్రినుండే ప్రారంభమైంది.

రష్యా రక్షణ వ్యవస్థ పటిష్ఠత

సోవియట్ రక్షణ మంత్రి మాలినోవస్కీ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 22

అమెరికన్ సామ్రాజ్యవాదులు, నాటో కూటమికి చెందిన వారి మిత్రుల దుర్మార్గ చర్యలు మితిమీరుతున్న దృష్ట్యా సోవియట్ యూనియన్ తన రక్షణ వ్యవస్థను ఇతోధికంగా పటిష్టం చేసుకోవలసిన అవశ్యకత ఉన్నదని సోవియట్ రక్షణమంత్రి మాలినోవస్కీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

సోవియట్ నైనిక నావికా 45 వ వార్షికోత్సవం సందర్భంగా మాలినోవస్కీ ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

అమెరికా చర్యల ఫలితంగా అంతర్జాతీయ ఉద్రిక్తత పెరుగుతున్నదని ఆయన స్పష్టీకరించారు.

"అమెరికా సామ్రాజ్యవాదులు, వియత్నాంలోనూ, ప్రపంచ మంతటా అనుసరిస్తున్న వగ సాధించే ధోరణి, సైనిక విధానాల ద్వారానూ, అమెరికా సహాయంతో అణ్వస్త్రాలను సంపాదించాలని దెయ్యపు కలలుకంటున్న పశ్చిమ జర్మనీ పాలక వర్గాలు ప్రపంచ శాంతికి తెచ్చి పెడుతున్న ముప్పును మన ప్రజానీకం స్పష్టంగా గ్రహించారు.

సోవియట్ దేశాలను ఇతోధికంగా బలోపేతం చేయవలసిన అవసరం దృష్ట్యానూ, ప్రత్యేకించి సామ్రాజ్యవాదుల దుస్సాహసిక చర్యలు ఉధృత చెందుతున్న దృష్ట్యా, యుద్ధ దుర్మార్గమణ శక్తులను తిరుగులేని రీతిగా ఎదురుదెబ్బ తీసేందుకు సోవియట్ దేశరక్షణ వ్యవస్థను ఇతోధికంగా బలోపేతం చేయదానికి; సోవియట్ సాయుధబలగాల పాటవాన్ని ఇతోధికంగా పెంపొందించడానికి సోవియట్ ప్రభుత్వము, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక శ్రద్ధతీసుకొన్నదని ఆయన ప్రకటనలో తెలిపారు.

కమ్యూనిస్టు కార్యకర్త నివాస గృహం దహనం

దేవరకొండ, ఫిబ్రవరి 22

నల్గొండజిల్లా, దేవరకొండ తాలూకా ఖానాపూర్ గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ చలసాని వేణుగోపాలరావుగారి యింటికి శ్రీయుతులు టి. బాలిరెడ్డి, టి. కొండాలరెడ్డి, టి. కృష్ణారెడ్డి మరో ఇద్దరు ముగ్గురు గుండాలుకలిసి నిన్న రాత్రి 12 గంటల సమయంలో నిప్పుపెట్టి పారిపోయారు.

మంటలుచూచి శ్రీ వేణుగోపాలరావు లేచేసరికి, శ్రీ టి.బాలిరెడ్డి, మిగతావారు పారిపోతుండటం ఆయనకు కన్పించింది.

రెండు చేతిగడియారాలు, 1 బ్రాన్చిస్టర్ రేడియో, 5 బస్తాల ధాన్యం, వంటసామగ్రి, తెలుపువందలు, దుస్తులు కాలిపోయాయి.

ఈ దుష్ట కార్యంకోసం ఈ గుండాలు రెండు నెలలుగా యత్నిస్తున్నారని బ్లాక్ కమిటీ ప్రకటనలో పేర్కొన్నది.

పశు గ్రాసాలను తగలబెట్టడం, ఇండ్లకు నిప్పంటించటం, వంటి దుష్టచర్యలకు పాల్పడటం ద్వారా ఈ గుండాలు ఇక్కడ భయోత్పాతాన్ని కలిగిస్తున్నారు." ఈగుండాలపై తగుచర్యలు తీసుకొని, శాంతిభద్రతలను కాపాడటం అవసరం" అని బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ నేడొక ప్రకటనలో కోరింది.

ప్రభుత్వశాఖలు, పరిశ్రమల్లో సమ్మెకు సన్నాహాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23

కరువుభత్యం హెచ్చింపు, బోనస్ సమస్యలపై ఒకరోజు సమ్మె జరపడానికి ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలకు చెందిన వివిధ కార్మిక సంఘాలు సమ్మె బ్యాలెట్‌ను తీసుకొంటున్నారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సమ్మె బ్యాలట్‌ను ఫిబ్రవరి 28 వ తేదీకి పూర్తి చేస్తుంది. ఇతర కార్మికసంఘాలు కూడా ప్రస్తుతం పనిలోనే నిమగ్నమై వున్నాయి.

ఈ సమ్మె నిర్వహణకు ఏర్పడిన సంయుక్త కార్యాచరణ సంఘం మార్చి 2 న సమావేశమై సమ్మె తేదీని నిర్ణయిస్తుంది.

సమ్మె తేదీని నిర్ణయించే ముందు ఈ కార్యాచరణ సంఘం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయ కార్యాచరణ సంఘంతో కూడా సంప్రతింప బోతున్నది.

శ్రీ వై. ఈశ్వరరెడ్డిచే రైతు పతాకావిష్కరణ

(విశాలాంధ్ర విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23

ప్రతినిధులసభ ప్రారంభానికి ముందు పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి రైతుసంఘ జెండాను ఆవిష్కరించారు.

శ్రీ రావి నారాయణరెడ్డి మహాసభకు అధ్యక్షత వహించారు.

తమిళనాడ్ రైతు ఉద్యమ నాయకుడు

శ్రీ వై. ఈశ్వరరెడ్డి

శ్రీ మనలి కందస్వామి మహాసభను ప్రారంభించారు.

అధ్యక్షుని శెలవటుకుల అనంతరం శ్రీ వై. వి. కృష్ణారావు కార్యదర్శి నివేదికను మహాసభ ప్రతినిధులకు సమర్పించారు.

రష్యాచే కుక్కలతో ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 22

జీవశాస్త్ర పరిశోధనల నిమిత్తం సోవియట్ యూనియన్ నేడు రెండు కుక్కలతో అంతరిక్షంలోకి ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించింది. సోవియట్ కాస్మాస్ రాకెట్ ప్రయోగాల్లో ఇది 110 వది.

ఈ ఉపగ్రహం వయనించేమార్గం వివరాలను టాస్ ప్రకటించింది.

కాస్మాస్ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి జీవకోటిని పంపటం ఇదే మొదటు.

ప్రభుత్వ డిస్టిలరీల ఉద్యోగుల సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 22

మార్చి 2 నాటికి తమ ప్రధాన కోర్కెలను మేనేజిమెంటు అంగీకరించకపోయినట్లయితే అనాటినుండి సమ్మె జరుపుటకు ప్రభుత్వ డిస్టిలరీలకు చెందిన ఉద్యోగులు నిశ్చయించారు.

దొంగ గడియారాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23

హైదరాబాద్‌లోని ఒక గడియారాలషాపు పై దాడిచేసి 8 వేల రూపాయల విలువజేసే 51 దొంగరవాణా గడియారాలను స్పెచల్ కమ్యర్షియల్ టాక్స్‌ఆఫీసరు శ్రీ సయ్యద్ నూర్ అహమ్మద్ పట్టుకున్నారు.

ఆర్థిక పరిస్థితిపై లోక్ సభలో ప్రకటన నేడే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

దేశంలోని ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌధురి రేపు లోక్ సభలో ఒక ప్రకటన చేస్తారు.

ఆర్థిక రంగంలో ఏర్పడిన చిక్కులను అధిగమించడానికి ప్రభుత్వం తలపెడుతున్న చర్యలను ఆయన తన ప్రకటనలో వివరిస్తారు.

భారత - హంగెరీ సాంస్కృతిక సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

భారత, హంగెరీ దేశాలు నేడు రెండేళ్ళ సాంస్కృతిక సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందపై భారతదేశం తరపున విద్యామంత్రి చాగ్లా, కేంద్రవిజ్ఞానశాస్త్ర పరిశోధన సంస్థకు చెందిన డాక్టరు కాస్టాన్ సంతకం చేశారు. హంగెరీ తరపున హంగెరీ సాంస్కృతిక సంబంధాలసంస్థ అధికారి సంతకం చేశారు.

అమెరికా పెట్టిన షరతులకు ఢిల్లీ ఒప్పుదల

రాజ్యసభకు సమర్పించిన అధికార పత్రాలవల్ల ధృవీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ఎరువుల ఉత్పత్తి ధరలు, పంపిణీ విషయాలలో అమెరికా ప్రభుత్వం విధించిన షరతులకు కేంద్ర ప్రభుత్వం తలవొగ్గినమాట నిజమేనని నేడు రాజ్యసభకు సమర్పించిన అధికార పత్రాలనుబట్టి ధృవపడింది.

అమెరికాలో ఎరువులు కొనుగోలుకోసం ఈమధ్య జాన్సన్ ప్రభుత్వం భారతదేశానికి 5 కోట్ల డాలర్ల రుణం మంజూరుచేసిన సందర్భంలో, అమెరికా పెట్టిన షరతులకు భారత ప్రభుత్వం సమ్మతించింది.

ఈ విషయంలో ఉభయపక్షం మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌధురి నేడు రాజ్యసభకు సమర్పించారు.

అమెరికా ఆర్థిక సహాయ సంస్థపై జాన్‌టాలో డిసెంబరు 18 వ తేదీన కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ భగత్ మధ్య జరిగిన ఉత్తరాలలోనే తమ షరతులను ఉదహరించారు. అవన్నీ అమోదం తెలుపుతూ డిసెంబరు 20 న శ్రీ భూతలింగం సమాధానం వ్రాశారు.

అటుతరువాత ఫిబ్రవరి 7 వ తేదీన కృష్ణమూర్తి జాన్ లూలూకి మరొకలేఖ వ్రాస్తూ, మరికొన్ని హామీలను యిచ్చారు.

వెలికి వచ్చిన దొంగ డబ్బు 127 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ఇంతవరకు మొత్తం 127 కోట్ల గుప్త ధనం బయటకు లాగడినట్టు రాజ్యసభ ప్రశ్నోత్తర సమయంలో ఆర్థికశాఖ సహాయ మంత్రి బి. ఆర్. భగత్ వెల్లడించారు.

ఈ మొత్తంలో గుప్త సొమ్ము అధిపతులు స్వచ్ఛంగా ప్రకటించిన దొంగ డబ్బుహుండా కొంత కలదని. మిగతా సొమ్ము అధికారుల సోదాజరిపిన ఫలితంగా బయటకు లాగబడినదని ఆయన నివరించారు.

కొత్త ఆర్థికమంత్రి హయాంలో గుప్త ధనం అధిపతుల యిళ్ళను సోదా చేసే విధానం కొనసాగుతున్నదా? కొనసాగుతున్న పక్షంలో ఇంతవరకు ఎన్ని సోదాలు జరిపారు అని కాంగ్రెస్ సభ్యులు శ్రీ అర్జున్ అరోరా అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పలేదు. అందుకు మరొక ప్రశ్న అడుగవలసిందని ఆయన జవాబు చెప్పారు.

దొంగసొమ్ము కలదని రూఢియైన వర్తమానం ప్రభుత్వానికి చేరితే దాని ప్రకారం సోదాలు జరపడానికి ఇప్పటికే ప్రభుత్వం సిద్ధమేనని ఆయన అన్నారు.

గుప్త సొమ్ము అధిపతులు ఇంతవరకు స్వచ్ఛందంగా ప్రకటించిన మొత్తం 86 కోట్లు, 2 లక్షలు అని ఆయన వెల్లడించారు.

దేశంలో యింకా గుప్త ధనం వున్నదని, అయితే ఆ ధనం ఎంతో అందనా కట్టడం సాధ్యంకాదని మంత్రి మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబు చెబుతూ పేర్కొన్నారు.

గుప్తధనాన్ని స్వచ్ఛందంగా ప్రకటించే కోటీశ్వరులకు ప్రత్యేకసౌకర్యాలను కల్పించే ప్రభుత్వ విధానం నిజమైనదని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా వాదనలో తాను ఏకీభవించడం లేదని మంత్రి అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో తీవ్రతరమవుతున్న ఆహారాందోళన

సేల్డా - బన్‌గామ్ రైలుమార్గంపై రైళ్ళ రాకపోకలు బంద్

కలకత్తా, ఫిబ్రవరి 23

సేల్డా - బన్‌గామ్ - రైలు మార్గంపై అనేకచోట్ల ఆహార ఆందోళనా పరులు బైరాయింపు ఉద్యమం ప్రారంభించిన ఫలితంగా రైళ్ళ రాకపోకలు నేడు పూర్తిగా నిలిచిపోయాయి.

కలకత్తాకు 40 మైళ్ళ దూరంలోని అశోక్‌నగర్‌లో వందలాది వాలంటీర్లు రైలు మార్గంపై అడ్డంగా పడుకొని వున్నారు. రైలు మార్గంపై యింకాఅనేకచోట్ల దొంగలు రాళ్ళు పేర్చి, రైళ్ళ రాకపోకలకు వీలులేకుండా చేశారు.

ఈ బైఠాయింపు ఉద్యమం నిన్నటి నుంచి సాగుతున్నది.

24 పరగణాల జిల్లాల్లో పోలీసు కాల్పులలో మృతిచెందిన ముగ్గురు అమరవీరుల స్మారకదినోత్సవాన్ని నిన్న బనగామ్‌లో విద్యార్థులు జరిపారు.

పోలీసు కాల్పులపై న్యాయవిచారణ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

బరాసెట్‌లో ప్రభుత్వ బస్సుకు ఆహార ఆందోళన వాదులు నిప్పంటించారని ఆరోపిస్తున్న పోలీసులు 15 మందిని అరెస్టు చేశారు.

బెంగుళూరులో దొంగకరెన్సీ పట్టివేత

బెంగుళూరు, ఫిబ్రవరి 23

బెంగుళూరులో నిన్న రు. 45 వేలదొంగ కరెన్సీని పోలీసులు పట్టివేశారు.

తమిళనాడులోని రామనాథపురం జిల్లాకు చెందిన నటరాజన్ అనే వ్యక్తిపైబోలో దొంగ పదిరూపాయల నోట్లు పట్టుబడ్డాయి. ఆ వ్యక్తిని అరెస్టు చేశారు.

ఆంధ్రలో వరద నివారణ పథకం

నాల్గవ ప్రణాళికలో ప్రారంభించుతామని మంత్రిప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ఆంధ్రప్రదేశ్‌లో రు 22 కోట్ల వ్యయంతో వరద నిరోధక పథకం నాల్గవ ప్రణాళికలో ప్రారంభింపబడుతుందని నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తర సమయంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తికాల సహాయమంత్రి డాక్టరు కె. ఎల్. రావు ప్రకటించారు.

ఆ పథకం ఎప్పటికి పూర్తి కాగలదో చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

1964 లో ఆంధ్రప్రదేశ్‌లో వరద ముంపు వల్ల సుమారు 4 లక్షల ఎకరాలలో 10 కోట్ల రూపాయల పంటలు దెబ్బ తిన్న అనంతరం వరదల నివారణకు తగు సూచనలు చేయడానికి మిశ్రా కమిటీని ప్రభుత్వం నియమించింది. ఆ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

సిరియాలో సైనిక తిరుగుబాటు

అధ్యక్షప్రధానులతో సహా మంత్రివర్గ సభ్యులందరి అరెస్టు

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 23

సిరియాలో సైనిక తిరుగుబాటు జరిగింది. సిరియా అధ్యక్షుడు అమన్ ఎల్‌హఫీజ్, ప్రధానమంత్రి సాలాహ్ ఎద్దిన్ బితార్ తదితర మంత్రివర్గ సభ్యులందరూ అరెస్టుగావింపబడ్డారు.

వేటి ఉదయం డెమాస్కస్ రేడియో ఈ అరెస్టు వార్తను ప్రకటించేందుకు మామూలు ప్రసారాలను నిలిపివేసింది.

సిరియా పాలకపార్టీ అయిన బాత్ పార్టీ నాయకత్వంలో ఒకవర్గం ఈ ప్రకటనను జారీచేసింది. డమాస్కస్‌లో కర్ఫ్యూ ప్రకటించారు. సిరియా సరిహద్దులను, విమాన్రాయాలన్నింటినీ మూసివేశారు.

1963 మార్చిలో సైనిక తిరుగుబాటు జరిగినప్పటి నుండి సిరియాలో అంతరంగిక పరిస్థితి కల్లోలంగా వుంది. 1963 లో జరిగిన తిరుగుబాటుతో గత 14 సంవత్సరాలలో మొత్తం 8 సార్లు సిరియాలో సైనిక తిరుగుబాట్లు జరిగాయి. ప్రభుత్వపార్టీకి, ఇతర ఎజెండాకు మధ్య అధికారంకోసం జరుగుతున్న పోరాటమే ఈ కల్లోలానికి మూలం.

బాత్‌పార్టీ అరబ్ ఐక్యతను సూత్రప్రాయంగా ఆమోదిస్తూనే అధ్యక్షుడు నాజర్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

1958 లో సిరియా ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో అంతర్భాగమైంది. మూడు సంవత్సరాల అనంతరం ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో తెగతెంపులు చేసుకున్నది.

గత సంవత్సరంలో పదవికోసం పోరాటం ప్రారంభమైంది. ప్రభుత్వ పార్టీలోగత డిసెంబరులో తీవ్రమైన వైరుధ్యాలు సంభవించాయి.

నిలాస్‌బితార్ నాయకత్వానున్న ఒక వర్గం సహాయంతో బాత్‌పార్టీలోని పాన్-అరబ్ అంతర్జాతీయ కమాండ్ అధికారాన్ని స్వాధీనం చేసుకొని మిగిలిన వర్గాన్ని బర్తరఫ్ చేసింది.

ప్రస్తుత తిరుగుబాటుకు నాయకత్వం వహించినఇద్దరిపేర్లను మాత్రమే డమ్మాస్కస్ రేడియో ఇప్పటివరకు ప్రకటించింది.

మేజర్ జనరల్ హవన్ అన్వార్, కల్నల్ అహమద్ స్వీదాన్‌లు ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించారని ఈ రేడియో ప్రకటించింది.

బెంగాల్ శాసనసభలో పోలీసు బలగాలు

ప్రజాస్వామ్యాన్ని ఫార్సుగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శ

కలకత్తా, ఫిబ్రవరి 22

బెంగాల్ శాసనసభ భవనమంతా నేడు పోలీసు బలగాలతో నిండిపోయి వుంది. ప్రేక్షకుల గ్యాలరీలన్నీ, ఖాళీగా వుండిపోయాయి, సభ భవనంలోపలా, వెలుపలాగల కారిడార్లు కూడా సాయుధ పోలీసులతో నిండి ఉన్నాయి.

పోలీసులు సభాభవనంలోనే శాసన సభ్యులను అవమానించడం ప్రారంభించారు.

ఈ విషయాలన్నింటినీ నేడు శాసన సభ సమావేశం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభింపగానే అనేకమంది సభ్యులు స్పీకరు దృష్టికి తెచ్చారు.

ప్రేక్షకులను లోపలికి రానివ్వవద్దని తానే ఆదేశించానని, ఫార్వర్డ్‌బ్లాక్ సభ్యుని అవమానించిన ఘటనపై తాను సభ్యులతో మాట్లాడానని, విమర్శిత ఆ ఘటనకు సంబంధించిన పోలీసు సార్జంటును సభా భవనం వెలుపలకు పంపివేయడం జరిగిందనీ స్పీకరుఅన్నారు. అయితే ఈఘటననుగురించి తదనంతర చర్యలు కూడా గైకొంటానని చెప్పారు.

సభా భవనం లోపల పోలీసు బలగాల సమీకరణ విషయంలో తానేమీ ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వలేదని స్పీకరు చెప్పారు.

ఫార్వర్డ్‌బ్లాక్‌కు చెందిన శ్రీ సుసీల్‌దాస్ గుప్తాను ఒక కాంగ్రెస్ సభ్యుడు ముక్కుమీద గుద్దడాన్ని ప్రతిపక్షసభ్యులు స్పీకరు దృష్టికి తెచ్చారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సోమనాథ్ లాహిరీ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ సభ్యులు ప్రజాస్వామ్యాన్ని ఒక ఫార్సుగా చేస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రతిపక్ష నాయకునితో హాస, ప్రతిపక్షంలోని ఎక్కువమంది సభ్యులను అరెస్టు చేసి వున్నారనీ, అదిగాక, ప్రతి నిత్యమూ ఒకరిద్దరు చొప్పున ప్రతిపక్ష సభ్యులు అరెస్టు చేయబడుతూనే వున్నారనీ ఆయన అన్నారు.

ఈ పరిస్థితిలో సభా కార్యకలాపాల నిర్వహణకు ప్రతిపక్షం సమ్మతించదని ఆయన చెప్పారు.

ప్రస్తుతం సభలో జరుగుతున్న ఘటనలను బట్టి ప్రతిపక్ష సభ్యులకు ప్రాణాపాయం నైతం సంభవిల్లగలదనే భీతి వ్యాపించిందన్నారు.

తమ మాటలను పెడచెవినిబెట్టి స్పీకరు మొండిగా శాసనసభను నడపడానికి పూనుకొంటే, సంభవించగల పరిణామాలకు తాము బాధ్యులముగామని స్పష్టీకరించారు.

ఈబెదిరింపులకులొంగి తాను శాసనసభను వాయిదావేయనని స్పీకరు చెప్పిన అనంతరం గందరగోళం చెలరేగింది. తర్వాత స్పీకరు సభను వాయిదా వేశారు.

శాసన మండలి వాయిదా

బెంగాల్ శాసనమండలి నేడు రెండవ రోజుకూడా వాయిదా పడింది. ఒకవైపున శాసనసభా సమావేశం జరుగుతుండగా అరెస్టు చేసిన సలుగురు శాసనసభ్యులను తిరిగి సమావేశానికి రప్పించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు

బెంగాల్ శాసనసభ వ్యవహారాలుకూడ నేడు రెండవరోజు స్తంభించాయి.

విశాలాంధ్ర

ప్రధాని సమాధానం

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ ఇటీవల భారత ప్రధాని ఇందిరాగాంధీ, తదితర మంత్రులతో సాగించిన మంతనాలు చాలా అనుమానాలు రేకెత్తించినయ్. ఆహార, తదితర రంగాలలో నేడు భారతదేశం లోనవుతున్న క్లిష్టపరిస్థితిని ఆధారంగా చేసుకొని, భారతదేశంపై అమెరికా ఒత్తిడి తెస్తున్నదనే విస్పష్టమైంది. భారత దేశంలోని అనేక పత్రికల ఊహాగానాలేగాక, హంఫ్రీ వెంట వర్యటించిన "న్యూయార్క్ టైమ్స్" విలేకరి కథనంకూడా ఈ విషయాన్ని మరింత బలపరచింది.

వియత్నామ్ సమస్యపై భారత దేశ పత్రికలు వ్రాస్తున్న తీరుకు హంఫ్రీ అత్యంతరం చెప్పాడనీ, అమెరికా సహాయం కొనసాగడానికి కొన్ని కఠిన షరతులు భారతదేశం అంగీకరించేటట్లు ఆయన చేశాడనీ "నూయార్క్ టైమ్స్" విలేకరి వ్రాశాడు. వియత్నామ్ సమస్యపై మంత్రులు పత్రికా ప్రకటన చేయరాదని ప్రధాని సలహా ఇచ్చినట్లు కూడా ఒక వార్త. దక్షిణ వియత్నాంకు వైద్యసహాయక దళాన్ని పంపాలని హంఫ్రీ కోరినట్లుకూడా తెలుస్తోంది.

ఇవన్నీ ఒకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఏదో విధంగా వియత్నామ్‌లో తాము సాగించుతున్న పైశాచిక యుద్ధానికి భారతదేశ సహకారం ప్రత్యక్షంగానో పరోక్షంగానో పొందడమే హంఫ్రీరాకలో ఉద్దేశ్యం. అదరించో, బెదరించో భారతదేశాన్ని లొంగదీయడమే అమెరికాధ్యేయం. ఈ లక్ష్యం కొంతవరకు నెరవేరినట్లు న్యూయార్క్ టైమ్సు విలేకరి కథనం.

సహజంగానే స్వాతంత్ర్య ప్రియులైన భారతీయులందరికీ ఈ వార్తలు ఆందోళన కల్గించాయి. లోక్‌సభలోనూ రాజ్య సభలోనూ అనేకమంది ప్రతిపక్ష సభ్యులేగాక ఖాడిల్కార్‌లాంటి కాంగ్రెస్ సభ్యులువేసిన ప్రశ్నలు, చేసిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం.

కొన్ని ఒత్తిళ్ళకు లొంగి ప్రపంచ సమస్యలపై భారతప్రభుత్వం తన అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా ఉండరాదని వియత్నామ్ ప్రజలను పూర్తిగా బలపరచాలని ఖాడిల్కార్ విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటులో భారత ప్రధాని చేసిన ప్రకటన ఈ అపోహలను నిర్ద్వంద్వంగా ఖండించలేదు. తమపై అమెరికా ఒత్తిడితెస్తున్నదనే విషయం ప్రధాని నిరాకరించారు. వియత్నామ్ సమస్యపై మంత్రులను ప్రకటన చేయరాదని తాను సూచించలేదని ప్రధాని ఖండించారు. ఐతే, అనేక ప్రశ్నలకు ప్రధాని ఇచ్చిన సమాధానాలు సందిగ్ధంగాను, తప్పించుకొనే ధోరణులలోను ఉన్నాయి.

వియత్నామ్ సమస్యపై భారత దేశ వైఖరికి అమెరికా ఉపాధ్యక్షుడు సంతసం వెలిబుచ్చాడని ప్రధాని చెప్పిన సమాధానం ఆంతర్యం ఏమిటి? భారతదేశం ఇప్పటివరకూ అవలంబించుతూ వచ్చిన వైఖరిని మార్చివేయడానికే వచ్చిన హంఫ్రీ, భారతదేశ వైఖరిపట్ల సంతసంవెలిబుచ్చాడంటేఅదిఅనుమానానికి తావివ్వడం లేదా? మన వైఖరిని అయన అర్థంచేసుకొన్నారని మాత్రం సంతృప్తిపడడానికి వీలుందా? ఉత్తర వియత్నామ్‌పై అమెరికా బాంబుల దాడులను ఖండించుతూ హంఫ్రీకి ప్రధాని తెలియచేసినట్లు ఏమీ కన్పించదు. ఈ విషయమై అడిగిన ప్రశ్నకు ప్రధాని ఇందిరా గాంధి సమాధానమిస్తూ, ఇదివరకే తమ ప్రగాఢ ఆందోళనను వ్యక్తంచేశామని చెప్పడం ఈ ప్రశ్నకు సూటిగా జవాబీయకుండా తప్పించుకోడానికే.

జెనీవా ఒప్పంద ప్రాతిపదికపై శాంతి ఏర్పడాలని భారతదేశం కోరుతున్నట్లు పదేపదే ప్రకటనలు చేసినంత మాత్రాన సరిపోదు.

ఈ నాడు ఉత్తర వియత్నామ్‌పై దాడులను, వియత్నామ్ యుద్ధ విస్తరణను అమెరికా ప్రజలేగాక, అమెరికా పాలక వర్గాలలో సైతం కొందరు వ్యతిరేకించుతున్నారు. ప్రపంచ ప్రజాభిప్రాయమంతా వియత్నామ్‌లో శాంతి నెలకొల్పాలన్న వాంఛనే నొక్కి చెబుతున్నది. పోప్ మొదలుకొని డిగాల్ వరకు ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నారు.

ఇలాంటి సమయంలో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షురాలైన భారతదేశం బాధ్యత మరింత ఎక్కువ ఉంది.

జెనీవా ఒడంబడిక ననుసరించి, దక్షిణ వియత్నామ్ ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకోడానికి అవకాశమివ్వాలి. విభక్త దేశాన్ని తిరిగి ఏకంచేసే సమస్యను కూడా ఉత్తర దక్షిణ వియత్నామ్ ప్రజలకే వదలి పెట్టాలి. అమెరికా దక్షిణ వియత్నామ్‌నుండి వైదొలగాలి. ఈనాడమెరికా 2లక్షల 20వేలమంది అదనపు సైన్యాలను పంపడానికి ఉద్యుక్తమౌతున్నట్లు తెలుస్తూంది. సామ్రాజ్యవాదుల ఈ దురాక్రమణ చర్యను ఆపాలని భారతదేశం స్పష్టంచేయాలి. అమెరికా ఉత్తర వియత్నామ్‌పై సాగించే పాశవిక విమాన దాడులకు స్వస్తి చెప్పాలని భారతదేశం స్పష్టంచేయాలి.

భారతదేశం కేవలం ప్రేక్షక పాత్రను వహించడం మహాపరాధం. అంతకన్నా చారెడు గింజల కోసం ఆత్మగౌరవాన్ని మంటగలుపుకొని, మన పొరుగుదేశమైన వియత్నామ్ ప్రజలకు ద్రోహం చేయడం స్వాతంత్ర్య ప్రియుడైన ఏ భారతీయుడూ సహించడు. తమస్వాతంత్ర్య సమరాగ్నిలో అశేష త్యాగాలుచేస్తున్న వియత్నాం ప్రజలపట్ల భారతీయులంతా అమెరికా సహాయమిచ్చినా ఇవ్వకున్నా నిలబడవలసిన సమయమిది. భారత ప్రధాని నంగి నంగి మాటలతోగాక సుస్పష్టంగా అమెరికా దురాక్రమణ ధోరణిని ఖండించాలి. అమెరికా చేసే సహాయం కోసం తమ విదేశ విధానంలోని మౌలిక సూత్రాలకు తిలోదకాలివ్వ కూడదని మరొకసారి ఖండితంగా అమెరికాకు చెప్పాలి. అలాంటి ధోరణిని భారత ప్రభుత్వం ప్రదర్శించే వరకూ, భారతదేశ ప్రజాతంత్ర ఉద్యమం, శాంతిఉద్యమం విక్రాంతి వహించరాదు.

రాష్ట్ర విద్యా మహాసభల సన్నాహం

గుంటూరులో ఆహ్వాన సంఘం ఏర్పాటు

గుంటూరు, ఫిబ్రవరి 22

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ వార్షిక మహాసభలను మే నెలలో గుంటూరులో జరపడానికి సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

కొత్తపేట మున్సిపల్ హైస్కూలు సమీపంలో ఆహ్వాన సంఘ కార్యాలయం ప్రారంభించబడింది. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావుమొన్నసాయంత్రం ఈ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగాజరిగిన సభకు ప్రదేశ్ టీచర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం (యం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు.

ఈ మహాసభ ప్రాధాన్యత గురించి శ్రీ ఎ. శ్రీరామమూర్తి (యం. ఎల్. సి.) వివరించారు.

ఈమహాసభల విజయానికి తోడ్పడ వలసినదిగా గుంటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ యస్. అంకమ్మనాయుడు గుంటూరు పౌరులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ జి. నారాయణరావు, శ్రీయుతులు జి. శీతారామయ్య. యం. రామచంద్రరావు, యస్. వెంకటేశ్వరశాస్త్రి ప్రభృతులు ఈ సభలో ఉపన్యసించారు.

ఆహ్వాన సంఘం

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షులుగా, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ అంకమ్మనాయుడు, శాసన సభ్యులుశ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, కనపర్తి నాగయ్య,పురప్రముఖులు శ్రీ తమ్మారంగారెడ్డి ఉపాధ్యక్షులుగా, పట్టణ టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ సి. జగన్నాథం కార్యదర్శిగా, మరి కొంతమంది పట్టణ ప్రముఖులతో ఆహ్వానసంఘం ఏర్పడింది.

గుంటూరుజిల్లా వైజ్ఞానిక పోటీలు

తేదీల ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 22

గుంటూరు కొరిటిపాడు యువజన సంఘ ఆధ్వర్యాన జరిగే జిల్లా వైజ్ఞానిక పోటీలు ఇదివరలో ప్రకటించినట్లుగానే మార్చి 30, 31 ఏప్రిల్ 1, 2, 3 తేదీలలో జరుగుతాయని ఆహ్వాన సంఘం ప్రకటిస్తూవుంది.

అన్ని రీతులా అధికాహారోత్పత్తికి కృషి; ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల ప్రతిఘటన

ఆంధ్రదేశంలో రైతాంగం ముందు నేడున్న ప్రముఖ కర్తవ్యాలని నాల్గవ ప్రదేశ్ మహాసభ కార్యదర్శి నివేదికలో స్పష్టీకరణ

వారి నివేదికలో యిలా వుంది.

రాష్ట్రంలో ఆహారోత్పత్తిని సత్వరం అధికం చేయడానికి అపార అవకాశాలున్నాయి. కానీ ఈ అవకాశాలను వినియోగించుకొనడానికి ప్రభుత్వానికి సరైన పథకం లేదు. రాష్ట్రంలో లక్షల యకరాల బంజరు భూమి సాగులోవుంది. ఈ భూములలో కొన్ని చెట్టు చేమ లేని పారెస్టు ప్రదేశాలుగాను చెరువు లోతట్టుభూములుగాను, కొన్ని వ్యవసాయానికి అవసరంకానిచెరువుగర్భాలుగాను వున్నాయి. ఇలా సాగులోవుండి పేదలకు పట్టాలు లభించని భూమి కొన్ని లక్షల యకరాలువుంది. అలాగే పారెస్టు పేదలో చెట్టూచేమా లేకుండావున్న సాగుకుయోగ్యమైన భూమి, రెవిన్యూ బంజర్లు మరికొన్ని లక్షల యకరాలు సాగుకులాయకీమైన భూమి వుంది. ఈ భూమి పేదలకు పంచడానికిగాని, ప్రస్తుతం సాగులోవున్న భూమికి పట్టాలు ఇవ్వడానికిగాని ప్రభుత్వం నుముఖత చూపడంలేదు. పైగా అనుమతి లేకుండా సాగుచేస్తున్నారనే కారణంతోనో, అనుమతి లేకుండా నీటిని వుపయోగించినందుకు పందిందారనే కారణంతోనో ఏటా లక్షలకొలదీ పెనాల్టీలనుప్రభుత్వం విధిస్తోంది.

అక్రమ సాగులను అరికట్టాలనే పేరుతో ప్రభుత్వం జారీ చేసిన 419 జి. వో. బంజరు సాగులకు గొడ్డలి పెట్టుగా తయారయింది. 10, 15 సంవత్సరములు లేదా అంతకు పైనుండి ప్రభుత్వ నీటితో సాగుచేస్తున్న భూములపైగూడాదానివల్లఎవరికీ ఎట్టినష్టమూ లేకపోయినా ప్రభుత్వం దారుణమైన పెనాల్టీలను విధిస్తోంది. అలాగే వనికిరాని పారెస్టు పోరంబోకులను సాగు చేస్తున్నవారినిగూడా నాగార్జునసేట మొదలగు ప్రదేశాలలో నానా హింసలు పెడ్తోంది. అధికాహారోత్పత్తిని గురించి నిజంగా ఆతురతవున్న, ఏ ప్రభుత్వమైనా బంజరు భూముల సాగుయెడల ఇట్టి విపరీత వైఖరిని తీసుకోదు. ఇప్పుడైనకూడా బంజరు సాగులపై యెట్టి పెనాల్టీలు విధించరాదని, పేదభళ్ళ ఉత్తర్వు జారీ చేయరాదని, 419 జి. వో. ను శీఘ్రంగా రద్దుచేసుకోవలసి పరిమితం చేయాలని, అటవీ పెంపకానికి ఉపయోగించని బంజర్లన్నింటిని సాగుకు అనుమతించాలని, బంజరు సాగుదార్లకు పట్టాలు యిచ్చే కార్యక్రమం ఒక ఏడాదిలోగా పూర్తిచేయాలని మనం ఆందోళన చేయాలి. అవసరమైతే పోరాటానికి కూడా సిద్ధంగావలసి వుంటుంది.

ఎరువుల సప్లయి లోపాలు

రసాయనిక ఎరువుల డిమాండు రాష్ట్రంలో చాలా పెరిగింది. 1965-66సంవత్సరంలో 18 లక్షల టన్నుల నత్రజని ఎరువులు అవసరమవుతాయని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసింది. కేంద్రం 8లక్షల టన్నులు సప్లయి చేయడానికి అంగీకరించింది. కాని వాస్తవంగాఇందులోసగంకూడా సప్లయి చేయలేదు. దాన్యాసాగుకు రెండు స్పర లక్షల టన్నులు ఎరువుల అవసరమైవుండగా 40 వేల టన్నులు సప్లయి అయింది. ఈ విపరీతమైన కొరతవల్ల బ్లాకు మార్కెటు బాగా పెరిగింది.

శ్రీ వై. వి. కృష్ణారావు

సంఘాలు మార్కెటింగు పెరరేవన్లుకూడా ఈ బ్లాకు మార్కెటు వ్యాపారాన్ని చేయడం జరుగుతోంది. ఇది సహకార వ్యవస్థానికి నిగ్గుచేటు. కొన్ని ప్రదేశాలలో ఎకరానికి నూరు కిలో గ్రాములు, 150, కిలో గ్రాములు ఎరువులు అవసరమైతే 10-15 కిలోగ్రాములు సప్లయిచేయటం జరిగింది. కంట్రోలు ధర 39 రూపాయలు వుండగా, అమ్మోనియా బస్తాకు. 80 నుండి 120 రూపాయల వరకు బ్లాకులో అమ్మబడుతోంది. పాస్పేటు, పొటాసియం యితర ఎరువులలో కూడా విపరీతమైన బ్లాకు మార్కెటు జరుగుతోంది. ప్రభుత్వం ఈ బ్లాకు మార్కెటును అరికట్టడానికి ఏమాత్రం వర్య తీసుకోవడం లేదు. బ్లాకు మార్కెటీర్లనూ పట్టుకున్నా దాన్యులై సవారిని వదలివేస్తోంది.

ఈ కారణాంవల్ల మామూలు రైతాంగానికి రసాయనిక ఎరువులు దొరకడమే అసాధ్యమైపోయింది.

రసాయనిక ఎరువుల సప్లయి, లేకుండా అధికాహారోత్పత్తి చేయమనడం "రాముడు లేని రామాయణంలాగా వుంటుంది," కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, దేశంలో ఎరువుల వుత్పత్తికి సత్వరచర్యలు తీసుకుంటూ, విదేశాలనుండి అవసరమైన ఎరువులు దిగుమతి చేసుకోవాలి. లభ్యమైన ఎరువులను ప్రభుత్వ అజమాయిషీక్రింద రైతులందరికీ సక్రమంగా లభ్యమయ్యేటట్లు చేయాలి. బ్లాకుమార్కెటు దార్లపైకఠినచర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో లైసెన్సు పొందిన విశాఖ కొత్తగూడెం ఫ్యాక్టరీలు నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేటట్లు చూడాలి. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా రాష్ట్రంలో మరొక పెద్ద ఎరువుల ఫ్యాక్టరిని ప్రభుత్వ యాజమాన్యం క్రింద కేంద్రప్రభుత్వం నెలకొల్పాలని ఆందోళన గావించాలి.

డెల్టా మెయిన్ కాల్వల రిపేరు హెడ్ స్లూయిస్‌ల రీ మోడలింగు

రాష్ట్రంలోని ముఖ్య డెల్టాలు అన్నింటిలోను మెయిన్ కాల్వల రిపేరు, హెడ్ స్లూయిస్‌ల రీ మోడలింగు ఎన్నో ఏండ్లనుండి అశ్రద్ధ చేయబడ్డాయి. కృష్ణా డెల్టాలోని మెయిన్ కాల్వలో గత 20 ఏళ్లుగా రిపేర్లు లేవు. 4, 5 అడుగులలోతు ఒండ్రు పేరుకుపోయింది. యిందువల్ల సప్లయి కావలసిన నీటిలో నూటికి అరవై వంతులే సప్లయి అవుతోంది. డెల్టాక్రింది ఆయకట్టు రెండింతలుగా పెరిగినా హెడ్‌స్లూయిస్‌ల రీ మోడలింగు జరుగలేదు. ఇదేపరిస్థితిగోదావరిపెన్న, నిజాంసాగర్ ప్రాజెక్టు డెల్టాల క్రింద కూడ వుంది. ఎంతో ఆందోళన జరిగినప్పటికీ ఈ ఏడాది చేసనవిలో ఈ పై డెల్టాలలోని మెయిన్ కాల్వలలోని పూడిక తీయుటకు 15 లక్షల రూపాయలు ఖర్చుపెట్టబడుతుందని ప్రభుత్వం తెలియజేసింది. ఈ పూడిక తీయడానికి అవసరమైన డ్రెజ్జర్లు లభించకపోతే వేలమంది కూలీలను సమీకరించవలసి వుంటుంది. ప్రభుత్వం యిప్పటినుండే పరిస్థితులను గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి.

తుంగభద్ర దిగువ కాల్వ

తుంగభద్రదిగువకాల్వలోమైసూరురాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించేచోట 730 క్యూసెక్కుల నీరు సప్లయి వుండాలి. కానీ యింతవరకూ ఎప్పుడూ ఇంత నీటి సప్లయి కాలేదు. 500 530 క్యూసెక్కుల నీటి సప్లయి మాత్రమే అవుతోంది. ఈ సప్లయికే కాల్వగట్టులు తగినంత బలంగా లేక ప్రతి ఏడాది 2-3 పర్యాయాలు కొన్ని సంవత్సరాలు 5, 6 పర్యాయాలుగూడా కాల్వకు గండ్లు పడటం, నీటి సప్లయి సక్రమంగా లేక పంటలు దెబ్బ తినడం జరుగుతోంది.

ప్రభుత్వం కాలువలు వెడల్పు చేయడానికి, గట్లు ఎత్తులు పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకొని 730 క్యూసెక్కుల నీరు సప్లయి చేయడానికి చూడాలి.

రాజోలిబండ మళ్ళింపుస్కీం

రాజోలిబండ మళ్ళింపు పథకం యొక్క హెడ్ వర్క్సు మైసూరులోనూ, సాగు అంతా దాదాపు ఆంధ్ర లోనూ వుంది, మైసూరు ప్రాంతంలోనూ ఆంధ్రప్రాంతంలో కూడా మెయిన్ కాల్వ సక్రమంగా లేనందువల్ల తరచు గండ్లుపడి వ్యవసాయం దెబ్బ తింటోంది. మైసూరునుండి ఆంధ్రలో ప్రవేశించేచోట ఈ కాల్వలో 770 క్యూసెక్కుల నీరు రావలసి వుండగా ప్రస్తుతం 600 క్యూసెక్కుల నీరు సప్లయి అవుతోంది. ఈ పథకం క్రింద 65వేల ఎకరాలలో వరి పైరు, 48 వేల ఎకరాలలో వేసవిలో ఆయదరి సేద్యం తంపెట్టబడింది. అయితే యింతవరకూ 30 వేల యకరాలు మాగాణి సేద్యానికి, 31 వేల యకరాలు ఆయదరి సేద్యానికి డిస్ట్రిబ్యూటరీలు వగైరా, నీటి వసతులు కల్పించబడ్డాయి. కాని వాస్తవంగా 1965 సంవత్సరంలో 16 వేల ఎకరాలలో మాగాణి సేద్యం, 8 వేల ఎకరాలలో ఆయదరి సేద్యం చేయటం జరిగింది.

ఈ కాల్వకు అవసరమైన మరమ్మతులు ఈ ఏడాదిలో పూర్తిచేసి నీటి సప్లయి జరిగేటట్లు చూడాలని మొత్తం ఆయకట్టును 1966 లోనయినా సేద్య యోగ్యంగా తయారు చేయడానికి అవసరచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మనం కోరాలి. ఈ కాల్వ హెడ్ వర్క్సును ఆంధ్రకు బదిలీ చేయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

కె. సి. కెనాలు

కె. సి. కెనాలు క్రింద లోగడ జరిగిన లోకల్ బేసన్ ప్రకారం లక్ష్యంపై ఆయకట్టు యకరాలలో ఒక శాతం తడి, లక్ష ఇరవై

(మిగతా 4వ పేజీలో)

ఢిల్లీ లేఖ

హంఫ్రీ కోరిందేమిటి?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ ఢిల్లీవచ్చి సాధించిందేమిటి? ఇది ఢిల్లీ రాజకీయ పరిశీలకుల్నియానాడువేధించుతున్నప్రశ్న. ఆయన ఢిల్లీ రాకముందు కరకరాల ఊహాగానాలు జరిగాయి. కాని ఆయన పర్యటన తర్వాత హంఫ్రీ సాధించిందేమిటి అంటే మాత్రం అంతా మౌనం పాటించుతున్నారు.

వియత్నాం యుద్ధంలో అమెరికాను బలపరచవలసిందని హంఫ్రీ ఢిల్లీ పాలకులమీద ఒత్తిడి చేస్తున్నాడని వచ్చిన వార్తలూ యదార్థాలని తేలలేదు. దక్షిణ వియత్నాంకు వైద్యబృందాన్నిపంపమనిహంఫ్రీప్రతిపాదన చేశారన్న విషయం యదార్థమని ఇంతవరకు ఎవరూ చెప్పలేదు. ఇందుకు ఒక కారణం తనిపించుతోంది. ఉభయపక్షాల్లో ఎవరికొమ్మూ కాయరాదని ఢిల్లీ ప్రభుత్వం అచ్చితంగా భావిందుతోంది. అందువల్ల హంఫ్రీ భారత ప్రధానిని కలుసుకొని, బాహాటంగా భారతదేశం వియత్నాం యుద్ధంలో అమెరికాను బలపరుస్తూ ప్రకటన చేయాలని ఒత్తిడి పెడతారంటే అది కష్టమయిన పని.

వియత్నాంనుంది ఎలాగయినా వదువు దక్కించుకొని బయటపడాలనేది అమెరికా అధికార్ల ఆతురతగా ఈ నాడు కన్పిస్తోంది. అయితే ఉత్తరవియత్నామ్‌మీద అమెరికా తిరిగి దాడులు మొదలుపెట్టడం అంటే, సంప్రదింపుల విషయంలో డల్లెస్ సంతాన అనుసరించటంగా ఢిల్లీ అధికార వర్గాలు భావిస్తున్నాయి. బి.పి. ఏ.

లింగభేదం పట్టింపు లేని స్పీకర్

లోక్ సభలో ఛలోక్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

హంఫ్రీ యాత్రా విశేషాలను గురించి ప్రశ్నోత్తరాలు జరుగుతుండగా యీ రోజు లోక్ సభలో శ్రీ జోకిమ్ అల్వా సభాధ్యక్షుణ్ణి పొరబాటున "సర్" అనడానికి బదులు "మేడమ్" అని సంబోధించినందుకు సభ్యులంతా చిరగబడి నవ్వారు

సభ్యులు అలా ఎందుకు నవ్వుతున్నారో స్పీకర్ శ్రీ హుకుంసింగ్‌జీకి అర్థం కాలేదు. ఏమిటి విశేషమని అయన సభ్యుల్ని అడగ్గా, వారు జరిగిన సంగతి చెప్పారు.

అప్పుడాయన "వృద్ధాప్యంలోవున్న నా లాంటి వారికి అలాంటి పట్టింపు లేమీ వుండవులెద్దురు" అని వ్యాఖ్యానించారు.

తాను ప్రధాన మంత్రిజీని నందించే ప్రయత్నంలో 'మేడమ్' అన్నానని శ్రీ అల్వా సంతాయిజీ చెప్పారు.

స్పీకర్: గౌరవ సభ్యుడు యిది రాజ్యసభ అని పొరబడ్డారల్లే వుంది." అనగానే సభ్యులంతా మరోసారి పెద్దగా నవ్వారు. శ్రీమతి వైలెట్ అల్వా రాజ్యసభ డిప్యూటీ స్పీకర్‌గా వున్నారు

బేదఖల్ నోటీసులకు కేరళ రైతుల ఆదుర్దా

షిమోగా అధికారులకూ, ప్రజలకూ విజ్ఞప్తి

షిమోగా, ఫిబ్రవరి 22

షిమోగా జిల్లాలోని తుదుగల్లనే, హెగలాతి గ్రామాం ఈనాములలో పునరావాసం కల్పించబడిన 600 కేరళ రైతు కుటుంబాలవారు, జిల్లా అధికారులకూ, ప్రజలకూ తమ్ము బేదఖల్ చేయవలదనీ, తమ విషయం సానుభూతితో పరిశీలించవలసిందనీ కోరారు.

షిమోగాకు వచ్చాలుగు మైళ్ళదూరంలో అడవుల పర్యవున్న తమ గ్రామాలకువారు పత్రికా విలేకరులను ఆహ్వానించి, తమకు బేదఖలు నోటీసు లివ్వబడినాయని చెప్పారు.

కేరళలో ఎదిని ప్రాజెక్టు నిర్మాణంలో తమ భూములూ, నెలవులూ కోల్పోయి, పరోక్షక్షేత్రం ఈ గ్రామాలకు వచ్చేమన్నారు.

"ఇక్కడకు మేమందరమూ ఒకే పర్యాయ రాలేదు. ఒకే రోజున రాలేదు. ఒక్కొకరంగా చాలకాలంపాటు వస్తూ, భూమి దున్నుకుని బ్రతుకుతూ వచ్చాం. అప్పుడు అధికారులు ఏమీ అనలేదు. మొదటనే ప్రభుత్వం వద్దంటే ఇందరం వచ్చేవారం కాదు. ఫీలూ, కుటుంబాలెందుపేలమందిని నేడు బేదఖల్ చేసే ఇబ్బందీ, ఆ ప్రతిష్ఠా కలిగేదికాదు.

"మేముంటున్నది ఇనామ భూముల్లో. మాకా ఇనాందార్లు అనుమతి ఇచ్చారు. మాకు వేరే భూములూ, పుట్రలూ లేవు. మమ్మల్ని బేదఖల్ చేస్తే పోయేటందుకు చోటుకూడా లేదు. కేరళకు పోవడానికికూడా మా కక్కడ ఏమీలెదు. ఉన్నకొద్దిపాటిదేదో అమ్మేసుకున్నాం.

"కామ దూర్తులుగావ్యవహరిస్తున్నామనీ, సంపద్వ్యతిరేక శక్తులుగా తయారయామనీ చేసేనిందలన్నీ కల్పితాలన్నారు. సరిగ్గా విధారణజరిపి మేపటువంటి పనులకు పాల్పడ్డామని రుజువైతే భూములు వదలి పోతామని వారు అన్నారు.

బెంగాల్లో విద్యార్థి ప్రదర్శనలు

పోలీసు కాల్పులను నిరసిస్తూ

కలకత్తా, ఫిబ్రవరి 22

బెంగాల్లో బసీర్‌హాట్ సబ్ డివిజన్‌లో ఆహార ప్రదర్శకులపై జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్‌చేస్తూ నేడు రెండు వేలమంది విద్యార్థులు రాజ భవన్ ముందు ప్రదర్శనలు చేశారు.

కలకత్తా నగరంలోని, పరిసర ప్రాంతాలలోని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులందరూ నేడు నగరంలో నిరసన ప్రదర్శనలు జరిపారు.

కాలేజీ చౌకునుండి ఊరేగింపు ప్రారంభమైంది. పోలీసు కాల్పులను నిరసిస్తూ విద్యా సంస్థలను తెరిచి తెరవాలని డిమాండ్ చేస్తూ వీరు ప్రదర్శనను జరిపారు. ఆహార ఆందోళన సందర్భంగా బెంగాల్‌లో కొన్ని విద్యాసంస్థలను నిరవధికంగా మూసివేసిన విషయం పాఠకులకు విదితమే. ప్రదర్శకులు తమ కోర్కెలను తెలుపుతూ ముఖ్యమంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

'హంఫ్రీ వెనుదిరిగిపో'

మనీలాలో 2 వేల మంది విద్యార్థుల నిరసన

మనీలా, ఫిబ్రవరి 22

అమెరికా ఉపాధ్యక్షుడు హంఫ్రీ మనీలాకు ఇక కొన్ని గంటలలో చేరతాడనగా నిన్న 2 వేల మంది విద్యార్థులు "హంఫ్రీ వెనుదిరిగిపో" అంటూ అమెరికా దౌత్య కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు జరిపారు.

వియత్నాంలో అమెరికా పాత్రను ఖండిస్తూను, ఈ అమెరికా దుష్ట నాటకంలో ఫిలిప్పీన్సు పాల్గొనడాన్ని నిరసిస్తూనూ విద్యార్థి ప్రదర్శకులు ప్లేకార్డులు ధరించి నినాదాలు చేశారు.

ఫిలిప్పీన్సుఉపాధ్యక్షుడైనాంటో మార్కోస్‌తో వియత్నాం సమస్యపై సంభాషణలు జరిపే నిమిత్తం హంఫ్రీ నేటిరాత్రి మనీలా చేరాడు.

సహకార వీవింగ్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

మార్చి 4నుండి జరపటానికి నిర్ణయం

రాజమండ్రి, ఫిబ్రవరి 22

తమకోర్కెల సాధనకై మార్చి 4వ తేదీ నుండి కార్మికులు సమ్మె జరపాలని, కోఆపరేటివ్ వీవింగ్ ఫ్యాక్టరీవర్కర్స్ యూనియన్ గత గురువారంనాడు ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానించింది.

జీతాలు పెంచాలని, చెల్లించటంలో మిగిలిన బోనసను చెల్లించాలని, సెలవు సౌకర్యాలను హెచ్చు చేయాలని వీరు డిమాండు చేస్తున్నారు.

శాశ్వతంగా క్షామని వారణకై రాయలసీమకురు.50కోట్లద్రవ్యం

దానితోపాటు భూగర్భ పరిశోధన జరగాలని రాయలసీమ ప్రతిపక్ష శాసన సభ్యుల విజ్ఞప్తి

హైద్రాబాద్, ఫిబ్రవరి 22

రాయలసీమలో కరువును శాశ్వతంగా నివారించటానికిగాను రు. 50 కోట్ల రూపాయలను కేటాయించాలని, భూగర్భ పరిశోధనలు జరిపించాలని కోరుతూ శాసనసభలోని ప్రతిపక్ష శాసన సభ్యుల సభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితులను గురించి చర్చించడానికి శ్రీ మల్లు సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని ప్రతిపక్ష శాసనసభ్యుల సమావేశం నిన్న హైద్రాబాదులో జరిగింది.

ఈ సమావేశంలో శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూనిస్టు), శ్రీ టి. కె. ఆర్. శర్మ(ఎస్. ఎస్. పి.) శ్రీ డి. సీతారామయ్య (కమ్యూనిస్టు పార్టీ పెంట్రిస్టు), శ్రీ పి. నారాయణ రెడ్డి (స్వతంత్ర), శ్రీ వై. డి. వీరభద్రగౌడ్ (స్వతంత్ర), శ్రీ పి. వి. కృష్ణారెడ్డి (ఇండిపెండెంటు) పాల్గొన్నారు.

సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించబడినాయి.

1965-66 సంవత్సర కాలంలో రాయలసీమలోని అనేక తాలూకాలలో రెండు ఋతు పవనాలవల్ల కూడా వర్షం పడలేదు. ఈ ప్రాంతమంతా కరువు పరిస్థితి యేర్పడింది. రాయలసీమ అసలే కరువులకు నిలయం.

మాగాణి, మెట్ట పంటలు పూర్తిగా మాడిపోయాయి. 1965 సెప్టెంబరు నుండి లక్షల మంది వ్యవసాయ కూలీలు, దళిత వర్గాలు, పేద రైతులు, మధ్యతరగతి రైతులు, నిరుద్యోగులుగా వుండవలసిన స్థితి యేర్పడింది.

ఈ క్రింద తెలియపరచిన ప్రాంతాలు కరువు వాతన బడినాయి. వెంటనే యీ ప్రాంతాలలో అత్యవసరంగా కరువుపనులు ప్రారంభించవలసిందిగా కోరుతున్నాము.

1. అనంతపురం జిల్లా పూర్తిగా.

2. చిత్తూరు జిల్లా-వాయలపాడు, పుంగనూరు, పాలెమంద. కుప్పం, మదనపల్లి, తదితరమురైన తాలూకాలు.

3. కడప జిల్లా-రాయచోటి, రాజంపేట, కమలాపురం, పులివెందల, పీలేరుప్రాజెక్టుకు తూర్పున వున్న మెట్ట గ్రామాలు బద్వేలు తాలూకాలు.

4. కర్నూలుజిల్లా — మార్కాపురం, ఆలూరుతాలూకాలు. గిద్దలూరులోని రెండు ఫిర్కాలు, పత్తికొండలోని కొన్ని గ్రామాలు.

ఈ శాసనసభ్యులు తమ తీర్మానంలో యింకా యిలా తీర్మానించారు,

"పరిస్థితి అవసరంద్యష్ట్యా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనడంలేదు. జిల్లాలలో వివిధపనులకు ఖ

సైనిక కూటాలతో బ్రిటన్ బ్రహ్మముడి

విల్సన్ ప్రభుత్వం చే పార్లమెంటుకు శ్వేతపత్రం సమర్పణ

లండన్, ఫిబ్రవరి 22

బ్రిటన్ భవిష్యత్ సైనిక పథకాలకు అట్లాంటిక్ కూటమి ప్రధాన ప్రాతిపదికగా ఇకముందు కూడా వుంటుందని, పార్లమెంటుకు సమర్పించిన అధికార ప్రకటనలో విల్సన్ ప్రభుత్వం పేర్కొన్నది.

నాటోకూటమి విషయంలో తాను తీసుకున్న బాధ్యతలను బ్రిటన్ పూర్తిగా నిర్వహిస్తుందని ఆ పత్రంలో తెలిపింది.

ఈ సంవత్సరం బ్రిటన్ సైనిక ఖర్చు 2,172 మిలియన్ పౌండ్లు వుంటుంది. గత ఏడాది 2,120 మిలియన్ల పౌండ్లువుంది.

1969-70 సంవత్సరం నాటికి సైనిక వ్యయాన్ని 2000 మిలియన్ల పౌండ్లకు పెరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోగలదని ఆ పత్రంలో పేర్కొన్నారు.

యూరప్ వెలుపల ఏడెన్, సైప్రస్, కూటాలలోని సైనిక స్థావరాలను రద్దుచేయటానికి ఇదివరకే నిర్ణయం జరిగింది.

హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్‌స్థావరం కొంతకాలం వుంచబడుతుంది. పరిస్థితులు అనుకూలించిన వెంటనే ఆగ్నేయాసియాలోని బ్రిటన్ సైనికుల ఖర్చును తగ్గించడం జరుగుతుంది. సింగపూర్, మలేషియాలో 55 వేల మంది బ్రిటన్ సైన్యాలు వున్నాయి.

విల్సన్ ప్రభుత్వం ప్రకటించిన ఈ విధానంపై పార్లమెంటులో నేడు తీవ్ర విమర్శ వచ్చింది.

విల్సన్ విధానాలతో విభేదించి నౌకాశాఖ మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన, క్రిస్టఫర్ మెయిన్యూ మాట్లాడుతూ విల్సన్ ప్రభుత్వం ప్రకటించిన ఈ విధానాన్ని అవలంబించడం అంటే అర్థం అమెరికా వెనుక మనం వుండటంగాని లేక సాయుధదళాలకు లేనిపోని అవస్థనుగాని తగ్గించటం కాగలదని అన్నారు.

సైనిక ఖర్చులకు 2 వేల మిలియన్ల పౌండ్లు ఏ మాత్రం చాలదని అన్నారు. ఆసియా వ్యవహారాల్లో బ్రిటన్ చురుకైన పాత్ర వహించదలిచితే ఈ మొత్తంచాలదు. అలాగాక సూయజ్‌కు తూర్పు ప్రాంతం విషయాలు మనకెందుకనుకుంటే 18 వందల మిలియన్ల పౌండ్లుచాలు అని ఆయన అన్నారు.

బ్రిటన్ ప్రకటన పట్ల అమెరికా సంతృప్తి

దీర్ఘకాలంగా ఎదురుచూసిన బ్రిటన్ సైనికవిధాన ప్రకటన అమెరికాకు సంతృప్తి కలిగించగా, ఫ్రాన్సుకు అశాభంగంకల్గించింది.

సైనిక వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తానని లేబర్ ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని ఈ విధంగా భగ్నం చేసిందని సోవియట్ యూనియన్ వార్తాసంస్థ టాస్ విలేకరి వ్యాఖ్యానించాడు.

అయితే పోటీలో యింకా తలదూర్చి, అమెరికా, పోర్చుగల్‌లతో కలిసి ఉత్తర అట్లాంటిక్ కూటమి సైనికదాన్ని మోయటానికే బ్రిటన్ నిర్ణయించుకున్నదని, టాస్ విమర్శించింది.

వియత్నాంసమస్యా పరిష్కారానికి ఉత్తమ మార్గం

విల్సన్‌కు కొసిగిన్ సూచన

మాస్కో, ఫిబ్రవరి 22

జెనీవాఒప్పందాలను సక్రమంగా అమలుజరపటం ద్వారానే వియత్నాం సమస్య మరింత తీవ్రరూపం ధరించకముందే పరిష్కరించటం సాధ్యమని సోవియట్ ప్రధాని కొసిగిన్ నేడిక్కడ బ్రిటిష్ ప్రధాని విల్సన్ కిచ్చిన విందులో ప్రసంగిస్తూ స్పష్టం చేశాడు.

వియత్నాం సమస్యా పరిష్కారానికి తీసుకోదగిన సరియైన చర్యలు ఉత్తర వియత్నాం చేసిన ప్రతిపాదనలలో, దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ప్రతిపాదనలలో గలవని పేర్కొన్నారు.

అంతకు ముందు విల్సన్ మాట్లాడుతూ పరతులు లేకుండా వియత్నాం సమస్యపై సంధానాలు ప్రారంభించడానికి సహాయపడవలసిందిగా సోవియట్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

వియత్నాంపై కైరో, జపాన్ మధ్యవర్తిత్వం

టోక్యో, ఫిబ్రవరి 22

వియత్నాంలో శాంతి నెలకొల్పడానికి జపాన్, ఐక్య అరబ్ రిపబ్లిక్‌లు కలిసి పని చేయడానికి అంగీకరించాయని జపాన్ ప్రధాని ప్రత్యేకదూత షోజరుకవాషిమా నిన్నరాత్రి యిక్కడ చెప్పారు.

అనేక మధ్యప్రాచ్య ఆసియా దేశాలలో ఆయన మూడు వారాలపాటు పర్యటించి నేడిక్కడికి వచ్చిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూతాను అధ్యక్షుడు నాజర్‌తో సమావేశం జరిపిన సందర్భంగా ఈ అంగీకారానికి రావడం జరిగిందని అన్నారు.

వియత్నాంలో శాంతి నెలకొల్పడానికి ఈ ఉభయదేశాలు ఎలాంటి ప్రయత్నాలు చేయాలని భావిస్తున్నాయోఆయనచెప్పలేదు

వియత్నాం సమస్యపై మధ్యవర్తిత్వం నెరపడానికి నాజర్ సిద్ధంగావున్నారని ఐక్య అరబ్ రిపబ్లిక్ జాతీయ సమితి అధ్యక్షుడు సాదత్ నేడు లండన్‌లో చెప్పారు.

గౌహతి వద్ద ఘోర విమాన ప్రమాదం

ఇంతవరకూ ఆరు శవాలు బైటపడిన ఉదంతం

గౌహతి, ఫిబ్రవరి 22

భారత వైమానిక దళానికి చెందిన విమాన మొకటి నేటి మధ్యాహ్నం బోర్జహర్ విమానాశ్రయంలో కూలిపోయింది. ఇంతవరకూ ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురి శవాలు దొరికాయి. కనీసం మరో 12 మంది గాయపడ్డారు.

ఈ విమానం మొదట విమానాశ్రయం కంట్రోలు టవర్‌కు గుర్తుకొని మంటలు రక్కుతూ విమానాశ్రయానికి రెండు వందల అడుగుల సమీపంలోని దుకాణాలపై కూలిపోయింది.

విమాన శిథిలాలు విమానాశ్రయం అంతటాను, చుట్టుపట్ల ప్రదేశమంతటా విరజిమ్మబడి వున్నాయి. కంట్రోల్ టవర్‌ను గుద్దుకొన్న విమానం విమానాశ్రయ భవనంపైగల రాడార్ పరికరాలలో పడిపోయి ముక్కలు ముక్కలైంది. రాడార్ పరికరాలన్నీ ధ్వంస మయ్యాయి. ఇందులో ఒక భాగం సమీపంలోని దుకాణాలపైన, పూరిపాకలపైన పడిపోయింది.

విమాన శిథిలాల అన్వేషణ కొనసాగుతున్నది. నిన్నరాత్రి పొగమంచు దట్టంగా అలముకొని ఉన్నందున ఈ కార్యక్రమం విరమించబడింది. ఇప్పటికి విమాన శిథిలాలనుండి ఆరు శవాలు మాత్రమే దొరికాయి. ఇందులో ఒకటి పైలట్‌శవం. ఇది పూర్తిగా కాలిపోయి గుర్తింపలేనిస్థితిలో సమీపంలోని అరటి తోటలో దొరికింది. మిగిలిన శవాలలో రెండు విమానాశ్రయ సిబ్బందికి చెందినవని, మిగిలిన మూడు దుకాణదార్లవని తెలుస్తున్నది.

నుక్రుమా, ఇందిరాగాంధీ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

వియత్నాం, భారత - చైనా సరిహద్దు వివాదం తదితర అంతర్జాతీయ సమస్యలపై ఘనా అధ్యక్షులు నుక్రుమా నేడిక్కడ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సంభాషణలు జరిపారు.

సంభాషణం అనంతరం శ్రీమతి గాంధీ పత్రికలవారితో మాట్లాడుతూ చైనాతో వివాదంపట్ల భారత వైఖరిని గురించి తాను నుక్రుమాకు వివరించానన్నారు.

నుక్రుమా మాట్లాడుతూ "ఆమెవివరించిన విషయాలు నేను విన్నాను" అని అన్నారు.

శ్రీమతి గాంధీతో తన సంభాషణలు అత్యంత ఉపయోగకరమైనవి, లాభకరమైనవని ఆయన అన్నారు.

తాను హనోయికి ప్రత్యేక దౌత్యంపై గానీ, లేదా నిర్దిష్టమైన ప్రతిపాదనలనుగానీ కొనిపోవడంలేదన్నారు.

వియత్నాం సమస్య శాంతియుత పరిష్కారానికి అవకాశాలను గురించి పరిశీలించడానికే తాను వెళుతున్నానన్నారు. "ఇది ఒక ప్రయోగం మాత్రమే" అని అన్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదంగురించి నుక్రుమా చైనా నాయకులతో చర్చలు జరుపుతారా? అన్న ప్రశ్నకు శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానమిస్తూ ఆ విషయం తనకు తెలియదన్నారు.

నుక్రుమా పెకింగ్ వెళుతున్నందున ఈ వివాదంపై భారతదేశ వైఖరిని వివరించడం జరిగిందన్నారు.

నుక్రుమా కరాచీనుండి ఢిల్లీ చేరినవెంటనే శ్రీమతి ఇందిరాగాంధీతో 30 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు. తదనంతరం శ్రీమతి ఇందిరా గాంధీతోపాటు రాష్ట్రపతి భవన్, శాంతి వనాలకు వెళ్ళి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సమాధికి పుష్పాంజలి సమర్పించారు.

విమానాశ్రయానికి తిరిగివచ్చినమ్మట విందు సందర్భంలోకూడా నుక్రుమా శ్రీమతి ఇందిరాగాంధీతో సంభాషణలు జరిపారు.

అనంతరం నేటి అర్ధరాత్రి నుక్రుమా రంగూన్‌కు బయలుదేరి వెళ్ళారు. నుక్రుమా పెకింగ్‌లో రెండురోజులు గడపగలరని భావించబడుతున్నది.

నుక్రుమా కరాచీనుండి ఢిల్లీకి చేరగానే పాలం విమానాశ్రయంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, విదేశాంగ మంత్రిత్వశాఖ సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

భారత - పాక్ సైనిక బలాల ఉప సంహరణ

ఈ నెల 25 తో ముగుస్తుందని పార్లమెంటులో చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

తాష్కెంట్ ప్రకటన, ఆతర్వాత కుదిరిన ఒప్పందాల ప్రకారం భారత - పాకిస్తాన్ సరిహద్దులనుండి, భారత సైన్యాల ఉపసంహరణ ఫిబ్రవరి 25 వ తేదీతో ముగుస్తుందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడులోక్‌సభలో ప్రకటించారు.

భారత - పాకిస్తాన్ సరిహద్దు పరిస్థితిని గురించి ప్రకటనచేస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

వాతావరణంసరిగాలేనందున కొన్నిప్రాంతాల్లోమందుపాతరలను తొలగించడంసాధ్యం కాలేదని ఆయన అన్నారు. ఉభయ సైనికాధికారుల మధ్య జరిగిన ఒప్పందాన్ని పురస్కరించుకొని ఈ ప్రాంతాలను నిర్దిష్టంగా గుర్తించడం జరుగుతుందన్నారు.

తాష్కెంట్ ఒప్పందం ప్రకారం ఒప్పందంపై సంతకాలు జరిగిన ఐదు రోజులలోనే ఉభయ పక్షాలమధ్య పోరాటం పూర్తిగా నిలిచిపోయింది. తదనంతరం కొన్ని ప్రాంతాలను మినహాయించి సైనిక నిర్మాణాల నిర్మూలన కూడా పూర్తి అయింది.

తాష్కెంట్ ప్రకటన అనంతరం యుద్ధ విరమణ అతిక్రమణలకు సంబంధించిన ఘటనలు చాలా స్వల్పం. ఈ ఘటనలు ఎక్కువ భాగం పరాకువల్ల జరిగినవే. వీటిలో కొన్ని పొరుబు అధీనరేఖనుదాటి వెళ్ళడానికి సంబంధించినవి అని ఆయన తెలిపారు.

తాష్కెంట్ ఒప్పందం అనంతరం సరిహద్దుల్లో కాల్పులేమీ జరగలేదనీ, జనవరి 22 న జరిగిన ఒప్పందం తరువాత ఉభయ సైన్యాధికారులమధ్య ఇతర ఒప్పందాలేమీ జరగలేదనీ ఆయన తెలిపారు.

ఉద్రిక్తతనుతగ్గించడానికీ, యుద్ధవిరమణ రేఖ పొడవునా సంఘటనలను నివారించడానికి భారత సర్వ సైన్యాధిపతి పాక్ సైన్యాధిపతికి అనేక సూచనలు చేశారన్నారు. ఈ విషయాన్ని ఉభయ దేశాలు ఇంకా అదనంగా చర్చించవలసి వున్నాయన్నారు.

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో సాయుధ దుండగులకూ లేదా రజాకార్లకూ, ముజాహిద్స్‌కు ఆయుధాలివ్వడం, శిక్షణ గరపడం నిలిపివేయాల్సిన సూచనలలో ప్రధానమైనదన్నారు, ఈ విషయాన్నిగురించి తమ తమ ప్రభుత్వాలకు నివేదించడానికి ఉభయ దేశాల సైనికాధికారులు అంగీకరించారన్నారు.

ఈ విషయంలో పాక్ ప్రభుత్వ వైఖరి ఏదైనప్పటికీ, ఫిబ్రవరి 9, 10 తేదీలలో ఉభయ సైన్యాధిపతుల మధ్య జరిగిన ఒప్పందం ఫలితంగా, జమ్మూ కాశ్మీర్‌లో ముజాహిద్స్, రజాకార్లు లేదా సాయుధదుండగుల బలం, 1949 లో జరిగిన కరాచీ ఒప్పందానికి అనుగుణ్యంగా, ఐ. రా. స. పరిశీలక బృందం అంగీకరించిన సైనిక పరిమితికి లోబడి మాత్రమే ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

రాబర్ట్ కెన్నెడీ సూచనకు ఫుల్‌బ్రైట్ సమర్థన

దక్షిణ వియత్నాంలో మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటుకై

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 22

దక్షిణ వియత్నాంలో వియత్నాంగుకు ప్రాధాన్యమిచ్చి మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలన్న సెనెటర్ రాబర్ట్ కెన్నెడీ విజ్ఞప్తిని అమెరికా సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ చైర్మన్ సెనెటర్ జె. విలియమ్స్ ఫుల్‌బ్రైట్ సమర్థించారు.

బొంబాయిలో రేవుకార్మికుల ప్రదర్శన

ఉద్యోగ నిబంధనల సమస్యపై

బొంబాయి, ఫిబ్రవరి 22

క్రొత్తగా ప్రతిపాదించిన ఉద్యోగ నిబంధనలను వెంటనే ఉపసంహరించవలసిందిగా డిమాండు చేస్తూ, కొన్ని వందలమంది రేవు కార్మికులు నేడు, బొంబాయి పోర్టుట్రస్టు, కేంద్ర ప్రాంతీయ లేబర్ కమిషనర్ కార్యాలయాలవద్ద పెద్ద ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలు జరిపే ముందు వారు తమ కోర్కెలు తెలియజేసే నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు.

రేవు కార్మికుల సమావేశంలో, ఆల్ ఇండియా పోర్టు,డాక్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్.కులకర్ణి ప్రసంగిస్తూ, క్రొత్తగా ప్రతిపాదించిన ఉద్యోగ నిబంధనలను దేశంలో గల పెద్ద రేవులన్నింటి నుండి ఉపసంహరించక పోయినట్లయితే తమ ఫెడరేషన్ ప్రత్యక్ష చర్యను ప్రారంభిస్తుందని అధికారులను హెచ్చరించాడు. ఫెడరేషన్ డిమాండుచేసే ఇతర కోర్కెలను కూడా ఫిబ్రవరి నెలాఖరు లోగా రేవు అధికారులు పరిష్కరించ గలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ఆహారధాన్యాలను ఓడలనుండి దింపటంలోను, అక్కడనుండి తరలించటంలోను రేవు కార్మికులు ప్రభుత్వానికి, అధికారులకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని, ఫెడరేషన్‌ని సంప్రదించకుండా రేవులలో యాంత్రీకరణనుగాని, స్వయంచాలిత యంత్రాలనుగాని ప్రవేశపెట్టరాదని శ్రీ కులకర్ణి రేవు అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. రేవులలో ఏ విధమైన యాంత్రీకరణను ప్రవేశపెట్టినా, అది ఉద్యోగ సౌకర్యాలను, అన్ని తరగతుల రేవు కార్మికుల సంపాదనను తగ్గిస్తుందని, అందుచేత అటువంటి ప్రయత్నాన్ని నిరోధించటానికి ఫెడరేషన్ పోరాడుతుందని శ్రీ కులకర్ణి హెచ్చరించారు.

మొత్తం సన్నాల బియ్యం కిలో 68 న.పైసలకు బదులు 87 న. పై. లకు అమ్ముతున్నారన్న నేరంపై గుంటూరులో ఒక బియ్యం వర్తకుడిని అరెస్టుచేశారు.

అమెరికా 'అదృష్ట దీపిక' హతం

గెరిల్లా అనే భ్రమతో గాడిదను చంపినఅమెరికా సైనికుని వీరకృత్యం

సైగాన్, ఫిబ్రవరి 21

వియత్నాంలో అమెరికా మొదటి విమాన నౌకాదళం తమ అదృష్టదీపికగా అట్టిపెట్టుకున్న ముగ్గి అనే కంచర గాడిదను వియత్నాంగ్ గెరిల్లా అనే భ్రమతో ఒక అమెరికా గస్తీ సైనికుడు కాల్చి చంపాడు.

సైగాన్‌కు తూర్పున 280 మైళ్ళ దూరంలో అన్‌లే వద్ద వియత్నాంగ్ గెరిల్లాలు దాడి జరిపి వెళ్ళిపోయిన అనంతరం ఈ కంచర గాడిద ఆకులు మేస్తూ వుంది. ఇది సాయుధ వియత్నాంగ్ గెరిల్లా అయివుంత వచ్చునన్న అనుమానంతో గస్తీ సైనికుడు దానిని గురిచూసి మరీ కాల్చివేశాడు.

విద్యుచ్ఛక్తి కార్మికులకు బోనసు చట్టం అమలు

శ్రీ జగజీవన్‌రామ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

బోనసుచట్టం ప్రభుత్వ సంస్థలలోని కార్మికులందరికోసాటు, ప్రభుత్వ రంగంలోని విద్యుచ్ఛక్తి కార్మికులకుకూడ అమలు జరుపబడుతున్నదని నేడు కార్మిక శాఖమంత్రి శ్రీ జగజీవన్‌రాం తనను కలుసుకొన్న అఖిల భారత విద్యుత్తు కార్మికుల ఫెడరేషన్ రాయధార చర్లానికి తెలియజేశారు.

పార్లమెంటు సభ్యులు హోమిదాజి, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి కార్మిక సంఘ నాయకులు గోవిందారావు, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన హరీష్‌తివారి, తమిళనాడ్‌కు చెందిన యస్. సి. కృష్ణన్ లు రాయధారవర్గంగా వెళ్ళారు.

విద్యుత్ సంస్థలో కార్మికులకు బోనసు చెల్లింపని అనేక పుదంతాలను రాయధార వర్గం మంత్రిదృష్టికి తెచ్చింది.

శాంతిపథంనుండి వైదొలగని భారత్

ఢిల్లీలో జరిగిన పౌరసన్మానంలో హంగేరీ ప్రధాని కల్లై ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

తాష్కెంట్ ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా భారత దేశం జవహర్‌లాల్ నెహ్రూ చూపిన శాంతి పథంపైనే వదనిస్తున్నదని మరొకసారి ప్రపంచానికి రుజువు చేసింది అని హంగేరీ ప్రధాని కల్లై నేడిక్కడ చెప్పారు.

ఎర్రకోటలో తనకు జరిగిన పౌర సన్మానంలో కల్లై ప్రసంగిస్తూ తాష్కెంట్ ఒప్పందంపై సంతకంచేయడం ప్రపంచంలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసిందన్నారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ భారత హంగేరీలమధ్య సంబంధాలు ఎల్లప్పుడూ సుహృద్భావంగాను మైత్రీపూర్వకంగాను వున్నాయన్నారు. గత పదేండ్లలో ఈ ఉభయ దేశాల మధ్య వాణిజ్యం రు. 30 లక్షల నుండి 14 కోట్ల మేరకు పెరిగిందన్నారు.

"శాంతిలేకుండా బదుగుదేశాలుతమ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించుకొనలేవు అందువల్లనే భారతదేశం తాను శాంతికృషిని కొనసాగిస్తున్నది," అని ఆమె అన్నారు.

ఢిల్లీ మేయర్ నూరుద్దీన్ అహమద్ అతిథులకు స్వాగతం చెపుతూ వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న భారత దేశ ఆకాంక్షకు తాష్కెంట్ ప్రకటన తిరుగులేని నిదర్శన మన్నారు.

స్వాతంత్ర్యం పొందిన ఈ 18 సంవత్సరాల స్వల్పకాలంలోనే భారతదేశం రెండు పొరుగుదేశాల నుండి అకారణంగా దాడులను ఎదుర్కొన వలసి వచ్చిందన్నారు. ఈ దాడులు భారత దేశ ఆర్థిక విధానానికి తీవ్రమైన దెబ్బ కలిగించాయనీ అయితే అవి ఇంటా బయటా భారతదేశం శాంతికోసం కృషి చేయడానికి భారత ప్రజానీకంలో సంమీభావాన్ని, కృత నిశ్చయాన్ని కల్పించాయన్నారు.

తనకు జరిగిన పౌర సన్మానానికి కల్లై కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ రాజకీయాలను గురించి ప్రస్తావించి జర్మనీ సమస్యసంతృప్తికరంగా పరిష్కారం కావాలని హంగేరీ ప్రజలు కోరుతున్నారన్నారు.

సంపూర్ణ సార్వభౌతిక నిరాయుధీకరణ జరిగినప్పుడే అంతర్జాతీయ శాంతి సాధించబడగలదన్నారు.

హంగేరీలో వాణిజ్యం జరుపుతున్న వర్తమాన దేశాలలో భారతదేశం అగ్రగణ్యమని చెప్పారు.

మద్యపానంవల్ల రాగల చెడులపై ప్రచారం

స్వచ్ఛంద సంస్థలుచేపట్టాలని మంత్రిశ్రీఅప్పారావుఉద్బోధ

హైద్రాబాద్, ఫిబ్రవరి 22

మద్యపానం దురలవాటువల్లఆరోగ్యంపై రాగల చెడు ప్రభావం గురించి స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో విరివిగా ప్రచారం చేయవలసిన అవసరం వుందని ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, మద్యపాన నిషేధశాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ శివరామ్‌పల్లిలో 8 రోజులపాటు ఏర్పాటు చేసిన ప్రొహిబిషన్‌వర్కర్స్ శిక్షణా శిబిరంలోని వాలంటీర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఈ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుటకు కేరళ, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి స్వచ్ఛంద సేవకులు వచ్చారు.

గ్రామ ప్రాంతాలకు వెళ్ళి, మద్యపానం వల్ల రాగల చెడులగురించి గ్రామ ప్రజలలో విరివిగా ప్రచారం చేయవలసిందిగా మంత్రి శ్రీ అప్పారావు వారిని కోరారు.

తమ నియోజక వర్గాలలోని శాసనసభ్యుల మీద ప్రజల వత్తిడి తీసుకువచ్చి తెలంగాణా ప్రాంతంలోకూడా మద్యనిషేధం అమలు జరిగేటట్లు చూడాలని చెప్పారు.

భారతదేశంలో మద్యపాన నిషేధం జయప్రద మవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ప్రకటన

గుడివాడ తాలూకా వెంట్రప్రగడ కాపు రస్తులు లేటు పాలడుగు అప్పయ్యగారు మంచి వ్యక్తతతో నా క్లయింటు పాలడుగు వెంకట్రామయ్యగారికి ది 24-11-62 న అన తాలూరు వెంట్రప్రగడ గ్రామములోని నిరాస్తులను పమాను 2700 గజములు విస్తీర్ణము గల కాంపౌండులోని యిల్లు పగైదాలను తన భార్య యశోదమ్మ అదనంగా నా క్లయింటుకు చెందచేయుచు ఒక విల్లును వ్రాయించి యిచ్చియున్నారు సదరు విల్లు ప్రకారము సదరు యశోదమ్మగారికి సదరు అప్పయ్యగారి ఆస్తులలో జీవితపు హక్కు మాత్రమే కలిగియున్నది. ఆమె తదనంతరం నా క్లయింటుకు సంపూర్ణ హక్కులు గలవు. సదరుయశోదమ్మగారు సదరు యిల్లుస్థలమును అమ్మచూపినట్లు తెలిసినది, ఆమెకు అమ్ముటకు హక్కు లేదని యిందుమూలముగా తెలియపర్చబడినది.

వి. కె. సుబ్బారావు, అడ్వకేట్
విజయవాడ 22—2—66.

ప్రకటన

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ ఆఫీస్
మచిలీపట్టణం

ఇందు మూలముగా ప్రజలకు తెలియపరచున దేమనగా మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసు వారిచే శ్రీ కొట్టు కాశారావుగారి జీవితముపై జారీచేయబడిన నెం. 36328702 గల పాలసీ (పట్టా) పోయినది. ఈ తేదీ నుండి ఒక మాసములోగా ఎవరు అభ్యంతరం తెలుపనిచో సదరు పాలసీ పోల్డరుకు డుప్లికేట్ పట్టా జారీ చేయబడును.

ఇట్లు
యం. రామారావు. డివిజనల్ మేనేజర్
L. I. C మచిలీపట్టణం 22.2.66

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ

1966 - 67 సంవత్సరమునకు స్టేషనరీ వస్తువులు సప్లయిచేయుటకు, ప్రింటింగ్ మరియు బైండింగ్ పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు 4-3-1966 సాయంత్రం 4గంటలకు గాని లేదా అ లోపుగాని సెక్రటరీ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వారికి చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు ఆ సమయమునకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మున్సిపల్ ప్రెజరీ పనిచేయు వేళలో రు. 2/- లు చెల్లించి టెండరు ఫారములు మరియు యితర వివరములు పొందవచ్చును.

ప్రతి అయిటమునకు రు. 50/- లు ఎర్నెస్టుమనీగా టెండర్లతో జతపరచవలయును.

(సం.) సి. కృష్ణస్వామి,
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు.

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

తెరచు తేదీ

(1) అల్యూమినియం షీట్లు 8'×4'×18 G & 8'×3'×18 G సుమారుకావలసినవి (1,44,000 కిలోలు) 10—3—66
(2) టార్పాలిన్లు (3 మీటరు & 3 మీటరు) 700 11—3—66
(3) కాన్వాస్ కాకి 24,000 మీటర్లు 14—3—66

కావలసిన వాటికి పూర్తి వివరములు ఖాళీటెండరు ఫారమునకు జతపరచివుండును. ఖాళీ టెండరు ఫారములు ప్రతి అయిటమునకు రు 5/- లు చెల్లించి 16—2—66 నుండి 8—3—66 వరకు అసిస్టెంటు పర్చేజి ఆఫీసరు (జనరల్) మషీరాబాద్, హైదరాబాద్ వారి నుండి పొందవచ్చును. ప్రతి అయిటము దానికెదురుగా తెలియపర్చబడిన తేదీలో తెరువబడును.

టెండరుదార్లు లేదా వారి ప్రతినిధులు టెండర్లు తెరచువేళలలో హాజరుకావచ్చును.

మషీరాబాద్
హైద్రాబాద్ } కె. రామచంద్రారెడ్డి
అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

Important Book of Lenin in Telugu

THE REVOLUTIONARY PHRASE, V. I. LENIN

Articles and speeches on errors made by the "Left Communists" at the time of signing the Treaty of Brest.

This collection is a splendid indication of how neccesary it is for revolutionary parties always to be guided in their tactics not by immutable abstract principles but by the realities of the moment, revolutionary wisdom and the mood of the people.

Postage Extra. *Order from:*

Visalaandhra Publishing House
Eluru Road Centre :: Vijayawada-2
Visalaandhra Book House
Sultan Bazar :: Hyderabad.

ADMARK

ప్రజల్ని మాడ్చుటం, విదేశాలలో బిచ్చమెత్తుటం జాతీయ ఆహారవిధానమా?

లోక్‌సభలో శ్రీమతి రేణూచక్రవర్తి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

ప్రాణాలు నిలుపుకోవడానికి తిండిగింజలను కనీసంగానయినా సప్లయి చేయక ప్రజల్ని మాడ్చుటం, ఆత్మాభిమానం పీడి, విదేశాలను బిచ్చమెత్తడం మన జాతీయ ఆహార విధానమా? అని రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభలో జరిగినవర్చలో పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూ చక్రవర్తి ప్రశ్నించారు.

"ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం వైపు వేలెత్తితూపుతూ తిండిగింజలు కొనుక్కోవటం కోసం వియ్యం డిపోలకు వెళ్ళిన 10 ఏండ్ల ప్రాయపు అబ్బాయి అక్కడ తెలియని పిల్లల్ని కూడా కాల్చి చంపటం మీ విధానంలో భాగమా?" అని ఆమె ఉద్వేగంతో అడిగారు.

శ్రీమతి రేణూ ప్రసంగాన్ని కాంగ్రెస్ సభ్యులతోపాటు, సభవారంతా శ్రద్ధగా విన్నారు.

ప్రభుత్వ దివాళాకోరు ఆహార విధానాన్ని శ్రీమతి రేణూ తూర్పార పడుతూ, ఆహార ధాన్యాల సప్లయి విషయంలో, ఒకేదేశంలోని వివిధ రాష్ట్రాలమధ్య, ప్రాంతాలమధ్య వివక్షత ఎందువల్ల ప్రభుత్వం చూపించుతున్నదని ప్రశ్నించారు. భువనేశ్వర్ తీర్మానం ఏమయి పోయిందని అడిగారు. బెంగాల్‌లో అన్నమడిగిన ప్రజలపై ప్రభుత్వం సాగించుతున్న దమనకాండను, ప్రజల హృదయ విదారక స్థితిని వర్ణిస్తూ కేరళలో మాదిరిగా, బెంగాల్ ప్రజలకిస్తున్న బియ్యం రేషన్ కోటాను హెచ్చించాలని డిమాండ్ చేశారు.

మిల్లర్ల దగ్గర నిల్వలులేవని మీరు అనగలరా? వారి పద్దు చాలా ఎక్కువ నిల్వలే ఉన్నాయి. అధిక లాభాంకోసం వారు సరుకును విడుదలచేయటంలేదు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు ఆ దొంగ నిల్వలను బయటికి లాగటానికి ఒడులు అన్నాడ్తలపై పాశవిక హింసాకాండకు తయారవుతున్నారని"విమర్శించారు.

బెంగాల్‌లో వెయ్యిమంది కమ్యూనిస్టు కార్యకర్తల్ని అరెస్టుచేశారు. రక్షణ చట్టాన్ని విచక్షణారహితంగా, వగసాధించేఘోరణిలో ప్రయోగిస్తున్నారు. ప్రజల కష్టాలపట్ల సానుభూతిని ప్రదర్శించే కార్మికులను సైతం రక్షణ చట్టం వదలిపెట్టడంలేదు" అన్నారు.

రక్షణచట్టాన్ని రద్దుచేయాలనీ, డిటెన్యూలను కోర్టులముందు హాజరుపరచి, నేరం వుంటే ప్రభుత్వం రుజువు చేయాలని డిమాండ్ చేశారు.

వియత్నాంలో అమెరికా సాగించుతున్న హత్యాకాండ విషయంలో ప్రభుత్వం నోరుకదపక పోవటంచూస్తే, కామిట్చే సహాయానికి అమెరికా పెడుతున్న షరతులకు ప్రభుత్వం ఆమోదించుతున్నదనే అనుమానం బలపడుతున్నదని అన్నారు.

"మన ఆత్మగౌరవానికి భంగం కల్గించే సహాయం ఏదయినా మనకక్కరలేదు" అని స్పష్టం చేసారు.

తాష్కెంట్ ప్రకటనపై నిజాం కళాశాలలో గోష్ఠి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 23

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన మొన్న సాయంత్రం హైద్రాబాద్‌

రేడియో

శుక్రవారం ఫిబ్రవరి 25

శక 1887 ★ ఫాల్గుణ 4

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయము. 6-30 వందేమాతరం, భక్తి రంజని. 6-40 అం. వా; 6-45 భక్తిరంజని. 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 వాద్య సంగీతం; 7-20 గాంధీ మార్గము; 7-45 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 హైదరాబాదు. 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలలకు; 12-05 రాష్ట్రగానం; 12-15 వార్తలు - వ్యాఖ్యలు; 12-30 కార్యక్రమం; 1-00 వనితావాణి వా; 1-40 హిం. వా; 1-50 తె. వాతావరణ సూచన, సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 6-00 అం.వా; 6-05 వాద్యబృందం, 6-15 ప్రాం. వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 హైదరాబాదు రిలే; 6-25 ప్రకటనలు. దరలు, వాతావరణ వివరాలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 జయభేరి; 7-45 హైదరాబాదు రిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లం; 9-25 విరామ సంగీతం; 9-30 సాహిత్య నందిని. 10-00 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన, జనగణమన-సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-30 వందేమాతరం. కార్యక్రమ వివరణ; 6-40 అం. వా. 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 లలిత సంగీతం; 7-20 గాంధీ మార్గము; 7-45 భయాల్; 8-00 అం. వా. 8-15 సంకీర్తనం; 8-30 వి. సరోజినీదేవి; 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

11-45 వి. రిలే; 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వి. రిలే; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-01 చిత్ర సంగీత్; 2-10 ఉ. వా; 2-20 తమూలన్ బాయ్, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 కద్యపఠనం; 6-00 అం.వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం.వా; 6-25 ప్రస్తుతాంశం; 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-25 ముఖ్యప్రకటనలు; 7-30 వి.రిలే; 7-45 మాలతీ పద్మనాభరావు; 8-50 ఈరోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం.వా; 9-15 ఉ.వా; 9-30 వి.రిలే; 10-00 భయాల్; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన, నేటిభావన, జనగణమన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

39.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం. 6-30 హై. ఎ. వరకు; 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

8-00 హై. ఎ. వరకు; 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

11-45 హై. ఎ. రిలే, 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వరకు; 2-10 వాద్య సంగీతం; 2-30 సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వరకు; 7-00 తె. వా; 7-15 హై. ఎ. వరకు; 9-15 ఆంగ్లం; 9-30 హై. ఎ. వరకు; 10-00 వి. సరోజినీదేవి; 10-30 హై. ఎ. వరకు; 10-35 వాతావరణ సూచన, నేటిభావన, జన గణ మన-సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడ) 7-15 సంగీత మంజరి; 7-30 నాదస్వరం; 8-00 అం. వా. 8-15 సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 1-00 పాశ్చాత్య సంగీతం. 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హిందూస్థానీ సంగీతం; 2-30 చిత్రగానం; 2-40 పాఠశాలలకు (తెలుగు); 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

[5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.గూడా]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా; 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన, 6-40 గాత్రసంగీతం; 7-00 తె.వా. [193.5 మీటర్లపైగూడా] 7-15 గీతమాలిక; 7-30 జయభేరి రూపకం (తెలుగు) 7-45 గీతమాలిక; 8-00 ఆంగ్లం; 8-20 విరామ సంగీతం; 8-10 మధురగీతం; 8-30 మెల్లిశై; 8-45 విరామ సంగీతం; 8-50 ఈ రోజు పార్లమెంటు; 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం.వా; 9-30 వీణ; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన, జన గణ మన-ప్రసార సమాప్తి.

ప్రదేశ్ రైతుమహాసభ కార్యదర్శి నివేదిక

(2 వ పేజీ తరువాయి)

ఎనిమిది వేలలో ఆరువేల సేద్యం, పదివేల యకరాలలో రెండుకార్లు తరిపంటలు. పద్నాలుగువేల యకరాలలో చెరుకు పండించవచ్చునని నిర్ధారణచేశారు. కాని ఈలోక రైజేషన్ ఒక పర్యాయం గాకుండా అనేక పర్యాయములు జరుగుతూ వచ్చింది. ఈ కారణంగా లోకరైజేషన్‌లో అనేక లోపాలుదొర్లాయి. ఆరువడి సేద్యానికి నిర్ణయించిన అనేక భూములలో ఒక కారు వరి పండించటం జరుగుతోంది. ప్రభుత్వం తిరిగి ఆయకట్టు నిర్ధారణ చేసే బదులు, అర్థంకుటు కల్పిస్తోంది. ఈకాల్వలో పూర్తి రైతాంగంపై పెనాల్టీలు విధిస్తూ అనేక సీటిసప్లయి జరగడానికి వీలుగా 1—మైలు నుండి —73 వ మైలు వరకు జరిగిన నిమింటు లైనింగును సరిచేయాలని, ఆయకట్టును తిరిగి లోకరైజు చేయడానికి పూనుకోవాలని ఆందోళన చేయవలసివుంటుంది.

నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద లోకరైజేషన్‌లో అనేక అవక రవకలు జరుగుచున్నట్లు తెలుస్తోంది. మెయిన్‌కాల్వ రిపేరు అభివృద్ధికి తయారు చేయబడిన కోటీ యిరవైలక్షల పథకాన్ని 1.2 సంవత్సరాలలో పూర్తి చేయడం గాక ప్రతి ఏడాది కొంత భాగం జరుగుతున్నందు వల్ల అశించిన పూర్తి ఫలితం చేకూరేటట్లు లేదు. ఈ ప్రాజెక్టు క్రింద పూర్తి సీటి సప్లయి జరిగేటట్లు అవసరమైతే అల్లీసాగర్ రిజర్వాయరును అభివృద్ధి బాటుగా అనేక పెద్ద చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలి.

ఇర్రిగేషన్ సౌకర్యాలు

1956లో ప్రారంభించబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. మూటవ ప్రణాళిక చివరికి ఈ ప్రాజెక్టుపై 102 కోట్లు ఖర్చు అవుతుంది. మరి 47 కోట్లు ఖర్చు చేస్తేగాని డాము నిర్మాణం, మొదటిదశ కాల్వల నిర్మాణం పూర్తి గావు. 1966-67 సంవత్సరంలో 5.99 లక్షల యకరాలకు సరిపడ సీటి సౌకర్యాలు కలిగించ బడుతాయి. ఇందులో 2.6 లక్షల యకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని ప్రకటిస్తున్నారు. డాము నిర్మాణాన్ని + 590 అగుళుల ఎత్తుకు 88 అడుగుల రట్టర్డతో నిర్మించడం జరుగుతోంది. పట్టరుకూడ మిగిలినయెడల రిజర్వాయరులో సీటిని నిల్వచేయడానికి, కృష్ణా డెల్టాలో దాళ్వా పంటకు ఉపయోగించుకోడానికి వీలవుతుంది.

తుంగభద్ర ఎగువ కాల్వ

తుంగభద్ర ఎగువ కాల్వక్రింద 1966 జూలై నాటికి 1,19 లక్షల యకరాల సేద్యపు సీటి సౌకర్యాలు కల్పించబడతాయని చెపుతున్నారు. ఈ కాల్వ పథకంలోని రెండవ దశ పులిచెందుల కాల్వతో సహా సత్వర నిర్మాణం జరిగితే నే, ఉపప్రాంతాలైన అనంతపురం, కడప జిల్లాలకు కొంతవరకయినా ఉపయోగంగా వుంటుంది. రెండవ దశ నిర్మాణాన్ని గురించి ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించలేదు.

పోతంపాడు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయినా పని చాల మందకొడిగా జరుగుతోంది. తగిన నిధులను కేటాయించి, పని చురుకుగా సాగిస్తే తెలంగాణాలోని మెట్ట ప్రాంతాలకు ఎంతో ఉపయోగం వుంటుంది. అధికాహారోత్పత్తికి తోడ్పడుతుంది. కాని కేంద్ర ప్రభుత్వం. ఇవని ప్రారంభ దశలోవున్న ఈ ప్రాజెక్టుకు ఎక్కువ ధనం ఖర్చుపెట్టడం మంచిదికాదని, నిర్మాణం చివరిదశలోవున్న ప్రాజెక్టుపై ఖర్చుచేస్తే సత్వర ఫలితాలు వస్తాయని చెపుతోంది.

శ్రీకాకుళం జిల్లాలోని వంశధార ప్రాజెక్టు సంగతి కూడ అలాగేవుంది. నీరడి బ్యారేజి నిర్మాణం ప్రారంభమయింది. పని అతిమందకొడిగా జరుగుతోంది. రిజర్వాయరు స్థల నిర్ణయం ఇప్పటికీ జరగలేదు. మొదటి ప్రణాళికా కాలంనుండీ ఏదో కారణంతో దీని నిర్మాణాన్ని వాయిదా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే, ఆయకట్టు వెంటనే అభివృద్ధి జరగటానికి, అధికాహారోత్పత్తి జరగడానికి ఎంతో అవకాశం వుంది. వంశధార, పోతంపాడు ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించాలని, నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాల్వల పూర్తినిర్మాణం (కాల్వలతో సహా) జరగాలని మనం ఆందోళన చేయాలి.

నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాల్వ, పోతంపాడు మొదలగు పెద్దరకం ప్రాజెక్టుల క్రింద, మధ్యరకం ఇరిగేషన్ పథకాల క్రింద నాల్గవ ప్రణాళికా కాలంలో 25 లక్షల యకరాలకు నీటి వసతులు కల్పించబడతాయనీ, ఇందులో కనీసం 18 లక్షల యకరాలనైనా సాగులోకి తీసుకురావాలని, ఈ ఉద్దేశ్యముతోనే ఆయకట్టు అభివృద్ధికి నాల్గవ ప్రణాళికలో 12 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయనీ, ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయ పర్చేందుకుగాను ఆయకట్టు అభివృద్ధి కమిషనర్‌ను నిబ్బందితో ఏర్పాటుచేయటం జరిగిందని ముఖ్యమంత్రి ఒక వ్యాసంలో పేర్కొనటం జరిగింది. ఈ ఆయకట్టు అభివృద్ధికి భూమి తనఖాబ్యాంకుల నుండి, రీఫైనాన్స్ కార్పొరేషన్ నుండి తగిన అప్పులు వ్యవసాయ దారులకు యిప్పించవలసి వుంటుందని కూడా ఆయన పేర్కొన్నాడు.

ప్రాజెక్టుల నిర్మాణంతోపాటు ఆయకట్టునంతా సాగుపర్చాలి

మేజరు, మధ్యరకం ప్రాజెక్టులక్రింద 18 లక్షల యకరాలను 4 వ ప్రణాళికలో సాగులోకి తేవడం తేలికైన విషయంగాదు. సేద్యపు నీటి వసతులు కల్పించడం ఒక విషయం. అవి ఏర్పడిన తరువాత పూర్తి ఆయకట్టును సాగులోకి తేవడం వేరే విషయము. రాజోలిబండ ప్రాజెక్టు ఏనాడో పూర్తి అయింది. కాని ఈనాటికీ అశించిన ఆయకట్టులో నూటికి 50 వంతులుకూడ సాగులోకిరాలేదు. తుంగభద్ర దిగువ కాల్వక్రిందకూడ 10 సంవత్సరములకుగాని ఆయకట్టు పూర్తిఅభివృద్ధి కాలేదు. అందువల్ల సేద్యపు నీటివసతులతో పాటు, సాగు అభివృద్ధికికూడ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. రైతులకు ఆయకట్టు అభివృద్ధికి అవసరమైన పరపతి, బుల్‌డోజర్లు, ట్రాక్టర్లు వగైరా సప్లయిచేయాలి. లేనంతట పై చెప్పిన ప్రాజెక్టులక్రింది అనుకవమే తిరిగి పునరావృతమవుతుంది.

డెల్టాలో వరదలు

డెల్టా ప్రాంతాలలో ప్రతి ఏడాదీ విస్తార ప్రాంతాలు వరదల పాలవుతున్నాయి. లక్షల యకరాలలో పంట దెబ్బతినిపోతోంది. కృష్ణా డెల్టా క్రింద 2 లక్షల 47,000 యకరాలు, గోదావరి డెల్టా క్రింద లక్ష 88,000 యకరాలు ప్రతి ఏడాదీ వరదలకు గురి అవుతున్నాయి. ఈ విధంగానే యితర జిల్లాలలో కూడ అప్పుడప్పుడు వరద ప్రమాదాలు తప్పడంలేదు. డెల్టా ప్రాంతాలలో పంటల అభివృద్ధికి ఈ వరద నివారణ, మురుగు నీటి సౌకర్యాల కల్పన చాలా అవసరం. అదనపు ఉత్పత్తిని చేయడానికి ప్రయత్నించడంతోపాటు, పండిన పంట దెబ్బతినకుండా రక్షించుకోవటం కూడా చాలా అవసరం.

కృష్ణా. గోదావరి, డెల్టా ప్రాంతాలలోని వరద నివారణ, మురుగు నీటి సౌకర్యాల దర్యాప్తుకోసం కేంద్రప్రభుత్వం నియమించిన మిశ్రాకమిటీ ఇటీవలనే తనసిఫారసు అందజేసింది. 15 కోట్లరూపాయలు ఖర్చుకాగల వివిధ పథకాలను ఈ కమిటీ రూపొందించింది. ఈ పథకాలవల్ల వరద నివారణతోపాటు, ఇర్రిగేషన్ సౌకర్యాల అభివృద్ధికి కూడా తోడ్పడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కమిటీ సూచనలను ఆమోదించి, తమ వేసవికాలంలోనే నీటి అమలుకు పూనుకోవాలని కోరుతున్నాను.

మైనరు ఇర్రిగేషన్

మైనరు ఇర్రిగేషన్ అభివృద్ధికి మన రాష్ట్రంలో అపార అవకాశాలున్నా, వాటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. మైనరు ఇర్రిగేషన్ ప్రాజెక్టులవల్ల సత్వర ఫలితాలుకూడ కలుగుతాయి. ఉపరితలంలో ప్రవహించే నీటిని ఉపయోగించుకోడానికి నిర్మించే చెరువులు వగైరాలతోపాటు, భూగర్భ జలాలను వెలికితీసి, వాటిని ఉపయోగించుకోడానికికూడ ఒక సమగ్ర పథకం వుండాలి. కాని, ప్రభుత్వానికి ఇట్టి పథకం ఇంతవరకులేదు, భూగర్భ జలాలనుగురించి వివరమైన సర్వే జరిపించి, వట్టాలనుతయారు చేయమని, అవి ఎక్కువగా లభ్యమయ్యే ప్రదేశాలలో వాటి అభివృద్ధిని వ్యక్తిగతంగా ఆయా రైతులకు వదలడం కాకుండా, ప్రభుత్వమే ఒక సమగ్ర పథకాన్ని తయారు చేయించి, దానిని అమలు జరపాలి. భూగర్భ జలాలను ఎక్కువగా ఉపయోగంలోకి తేవడానికి అవసరమైన బోరింగు యంత్రాలు, పవర్ డ్రిల్స్ వగైరా ప్రతి పంచాయితీ సమితికి, తగినన్ని సప్లయి చేయాలి. రైతులకు బావులు త్రవ్వుకోడానికి, మోటార్లు బిగించుకోడానికి అవసరమైన అప్పులు విరివిగా యివ్వాలి.

బావుల క్రింది సాగుకు విద్యుచ్ఛక్తి సప్లయి

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి ఇంతవరకు తగిన ప్రాధాన్యత యివ్వలేదు. మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తే అనేక రాష్ట్రాలకన్న చాల వెనుకబడి ఉంది. ఉత్పత్తి అయిన దానిలోకూడ వ్యవసాయానికి సప్లయి అయ్యేది మరీ తక్కువ. నిధులు లేవనే కారణంతో అనేక గ్రామీణ విద్యుదీకరణ పథకాలు మూలబడి ఉన్నాయి. సామాన్లు, వగైరాలేవని విద్యుచ్ఛక్తి వచ్చిన గ్రామాలలోకూడ అనేక బావులకు సప్లయి చేయబడటంలేదు.

దాదాపు 10 లక్షల యకరాలు అనగా మొత్తం సాగులో నూటికి 12 వంతులు బావులక్రింద సాగవుతోంది. అనంతపురం చిత్తూరు, నెల్లూరు, కరీంనగరు, కడప, నల్లగొండ జిల్లాలలో తరిసేద్యం క్రిందవున్న భూమిలో అధిక భాగం బావుల క్రిందనే సాగవుతోంది. కాని యింతవరకు మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి అందించబడిన బావుల సంఖ్య చాల తక్కువగావుంది.

గ్రామీణ విద్యుత్ పథకాలపై పెట్టిన పెట్టుబడిపై నూటికి 12½ వంతులు గిట్టుబాటు కావాలనే నిబంధనను రద్దుచేసి, పెట్టు ప్రాంతాలలోని వ్యవసాయానికి విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికి ప్రయారిటీ యివ్వాలని ఆందోళనచేయాలి.

పరపతి సౌకర్యాలు

గ్రామీణ ఋణభారం పెట్టుబడులను గురించి రిజర్వ్ బ్యాంకువారు 1962 లో జరపిన సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ఋణభారం మొత్తం 328 కోట్లు, 1962 లో క్రొత్తగా తెచ్చిన అప్పులలో దేశం మొత్తంమీద నూటికి 9 వంతులు సహకార సంఘాలద్వారా లభించగా ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 7 వంతులే సహకార సంఘాల ద్వారా దొరికాయి. దేశం మొత్తం మీద వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారుల నుండి నూటికి 46 వంతులు అప్పు దొరికితే ఆంధ్రప్రదేశ్‌లో నూటికి 64 వంతులు ఈ వర్గం నుండి దొరికింది. దీనినిబట్టి సహకార సంఘాల నుండి లభించే అప్పులు తక్కువగావున్నాయని, దేశంలోని ఇతర ప్రాంతాలకంటె ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయదారులైన వడ్డీ వ్యాపారస్తులు (భూస్వాములు) యిస్తున్న అప్పులు చాల ఎక్కువగా వున్నాయని అర్థమవుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో స్వల్పకాల, మధ్యకాల, అప్పుల క్రింద వ్యవసాయదారులకు సాలుకు 200 కోట్ల రూపాయల పరపతి అవసరమని, దీర్ఘ కాల అప్పులక్రింద మరో 50 కోట్లు అవసరమవుతాయనికూడ రిజర్వ్‌బ్యాంకుఅంచనా. మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరములో స్వల్పకాల అప్పులక్రింద యివ్వతలపెట్టిన అప్పు 35 కోట్ల రూపాయలు. కాగా, 1964-65 లో ఇచ్చిన అప్పులు 22 కోట్లు మాత్రమే. అంటే స్వల్పకాల అప్పుల క్రింద పెట్టుకొన్న లక్ష్యమే రైతాంగ పరపతి అవసరాలతో పోల్చితే చాల తక్కువ, ఈ లక్ష్యం కూడా నెరవేరే అవకాశం లేదు.

ఇక పేరుకుపోయిన అప్పులశాతం మాత్రం అనేక రాష్ట్రాలకంటె చాలా హెచ్చుగా వుంది. 1964-65 లో సొసైటీలకు యిచ్చిన అప్పులలో నూటికి 27 వంతులు వసూలు కాకుండా నిలబడిపోయాయి.

సహకార పరపతి అభివృద్ధి ఇంత వెనుకబడి వుండటానికి అనేక ముఖ్యకారణాలున్నాయి. సహకారసంఘాలు పాలకవర్గపార్టీ రాజకీయాలకుముఠాఅధికారాలకుకేంద్రాలుగా చేయబడుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కువ భాగం పరపతి సంఘాలు భూస్వాములు, వడ్డీ వ్యాపారుల పెత్తనం క్రింద నున్నాయి. బినామీ మెంబర్ల పేర అప్పులు తీసుకొని, తిరిగి వడ్డీ కివ్వడం జరుగుతోంది. సహకార చట్టాలు, బైలాలు ప్రజాతంత్ర యుతంగా లేవు. అధికార బృందం యొక్క నైజరికూడ భూస్వామ్య వర్గాలకే అనుకూలంగా వుంటోంది. మినిట్సు పుస్తకాన్ని చేత బుచ్చుకున్నవారిని మరిదింపడం సాధ్యపడటంలేదు. వ్యవసాయదారులైన ప్రతి ఒక్కరూ సభ్యులు గావడానికిగాని, అప్పులు పొందడానికిగాని ఈనాడు వీలుగావడంలేదు. అప్పు యిచ్చే పద్ధతికూడా మారాలి. స్థిరాస్తి హామీపై అప్పు యిచ్చే పద్ధతిస్థానే పంట హామీపై ఉత్పత్తికి అవసరమైన అంచనా వేసి, దీనిని సాగుదార్లందరికీ యిచ్చేఏర్పాటు చేస్తేగాని సామాన్య రైతులకు, కవులు దార్లకు ప్రయోజనం కలుగదు, వ్యవసాయోత్పత్తి పెరగదు.

తనఖా బ్యాంకుల నుండి అప్పు పొందటంలోని కష్టం

అలాగే భూమి తనఖాబ్యాంకుల ద్వారా అప్పులు పొందడం చాల కష్టంగావుంది. దరఖాస్తుచేసిన 6-9 నెలలకుగాని అప్పులు మంజూరు గావడంలేదు. దీనికి పెట్టిన ప్రొసీజరు చాల చిక్కుగావుంది. దీనితో బాటు భూమి విలువగట్టే సందర్భంలో మార్కెటు విలువనుబట్టిగాక, తెలంగాణా ప్రాంతంలో ఈ నాటికి శిస్తుకు ఇన్నిరెట్లు అని వుండటం చేత రైతుకు అవసరమైన అప్పులు చాల తక్కువే ఈ బ్యాంకుల ద్వారా దొరుకుతున్నాయి. అయిల్ ఇంజను, లేదా ట్రాక్టరుకు కావలసిన మొత్తం అప్పుగా దొరకాలంటే ఏ ధనికరైతు, భూస్వామికోగాని వీలుగావడంలేదు. అందువల్ల విలువగట్టే పద్ధతి మారాల్సి వుంది. తెలంగాణా ప్రాంతములో భూమి రిజిష్టర్లు జరగనందున సహకార సంఘాలలో భూమి తనఖా బ్యాంకులద్వారాను అప్పులు చాలమంది రైతులకు దొరుకుటలేదు. రిజిష్టరు లేకుండా జరిగిన అమ్మకాలను చట్టబద్ధం చేయడానికి ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిన, ఈ కార్యక్రమం పూర్తికాలేదు. అందువల్ల ఖాస్రాపాణీని బట్టి కౌనుగోలుదారు అనుభవజ్ఞుడైన రైతాంగం అందరికీ ఈబ్యాంకులు అప్పులిచ్చేటట్లు చూడాలి. దీనితోపాటు జాయింటు పట్టాలను త్వరగా విభజించాల్సి వుంది.

స్టేటు బ్యాంకు ద్వారా వ్యవసాయ పరపతి

సహకార సంఘాలద్వారానే రైతాంగానికి అవసరమైన పరపతినంతా అందించడం సాధ్యంగాదు. దీనికి అనేక కారణాలున్నాయని ఇంతకుముందే పేర్కొన్నాను. అందువల్ల స్టేటుబ్యాంకు వ్యవసాయ పరపతి రంగంలో ప్రవేశించటం అవసరం. వ్యవసాయోత్పత్తికిగాను రైతాంగానికి అవసరమైన అప్పులను స్టేటుబ్యాంకు కాలబల్దారా సప్లయిచేయాలి. ప్రతి 25,000 జనాభాగల ప్రదేశంలో నూ ఒక బ్రాంచిని తెరవడం అవసరం. స్టేటుబ్యాంకు వ్యవసాయ పరపతి సప్లయికి పూనుకొంటే సహకారోద్యమం దెబ్బ తింటుందనే వాదనలో అర్థంలేదు. అప్పుడు సహకార సంఘాలలో కూడ సరైన పోటీ దొరకక వస్తుంది.

షెడ్యూలు బ్యాంకులు వ్యవసాయ ఉత్పత్తికి ఏమీ తోడ్పడటంలేదు. స్పెక్యులేషన్ వ్యాపారానికి బాగా తోడ్పడుతున్నాయి. బ్యాంకులలో అర్థిక కేంద్రీకరణకూడ హెచ్చుగా జరిగింది. అందువల్ల దేశంలో గల షెడ్యూలు బ్యాంకులను జాతీయం చేసి, వాటి నిధులను, డిపాజిట్లను వ్యవసాయాభివృద్ధికి, ముఖ్యంగా రైతాంగానికి అవసరమైన పరపతిని సప్లయి చేయడానికి వినియోగించాలి.

కవులదార్ల సమస్య

రాష్ట్రంలో కవులదార్ల రక్షణకు ప్రభుత్వం ఏమియ శ్రద్ధ చూపటంలేదు. హైదరాబాదు కవులదారీ చట్టప్రకారం రక్షిత కవులదార్లకు భూమి యాజమాన్యం హక్కు కల్గించే పదుపాయం వుంది. కాని ఈ పది సంవత్సరాలలోనూ దానిని ఏ ఒక్క జిల్లాలోనూ అమలుజరపలేదు. మామూలు కవులుదార్లకు కాలపరిమితిని గురించి, మక్తా రేటును గురించి చట్టంలో కల్పించబడిన హక్కులు కాగితంపైనే వుండిపోయాయి.

హైదరాబాదు కవులుచట్టంలోని పదుపాయాలతో రాష్ట్ర మంతటికీ వర్తించే సమగ్ర కవుల చట్టాన్ని తీసుకరావాలని ఎంతో కాలంగా ఆందోళన జరుగుతున్నా అది ఈ నాటికీ బిల్లురూపమునుండి చట్టంగా రూపొందలేదు. 1962 ఎన్నికలకు ముందుగా అప్పట్లో ప్రవేశపెట్టబడిన బిల్లు - అసెంబ్లీ కాలం పూర్తి అవడంతో-రద్దయిపోయింది. తిరిగి 1962 ఎన్నికల తరువాత క్రొత్త అసెంబ్లీలో పెట్టినబిల్లు ప్రసవవేదనలోనే వుండిపోయింది. బహుశా ఈ అసెంబ్లీకాలం పూర్తి అయ్యేలోగా ఈబిల్లుకూడ ప్రణాళికం ముందుకు రాకపోవచ్చుననిపిస్తుంది.

దేవాదాయ, ధర్మాదాయ భూములను కవులు చట్టాల పరిమితి నుండి తీసివేయాలనే ప్రయత్నాలు మరొకవైపు జరుగుతున్నాయి. ఇక గరిష్ట పరిమితి చట్టం ఒక బూటకంగా తయారయిన విషయం వేరుగా చెప్పనవసరంలేదు.

అధికాహారోత్పత్తి - ప్రభుత్వ వైఖరి

దేశంలో ఆహార స్వయం పోషకత్వం సాధించాలని, పి. యల్. 480 అమెరికా అప్పులపై ఆధారపడి బ్రతకటం మనజాతికే అవమానకరమని, ఆహార పదార్థాల ఉత్పత్తిని పెంపొందించడానికి అవసరమైనసకల చర్యలు, సత్వరం తీసుకోబడాలని దేశమంతా ఘోషిస్తోంది. అయినా దీని ప్రభావం మన రాష్ట్రమంత్రి పుంగవులపై ఏమాత్రం పడ్డట్టు లేదు. మాటవరుసకు అధికోత్పత్తి సాధించాలని చెప్పడం, సాధించిన కొద్దిపాటి అభివృద్ధిని చెప్పుకొని చంకలెగురవేయడం జరుగుతోంది. అంతేగాని దేశ అవసరాలు ఏమిటి? మన రాష్ట్రంలో అధికాహారోత్పత్తికివున్న అవకాశాలు ఏమిటి? అవకాశం వున్న మేరకు కృషిచేస్తున్నామా? లేదా అని చూడటంలేదు.

రాష్ట్రంలో సాగుకు లాయకైన విస్తారమైన బంజరును సాగులోకి తేకుండా, పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు యివ్వకుండా కౌలుదార్లకు తగిన రక్షణ కల్పించకుండా, వ్యవసాయ సంస్కరణలతో భూ సమస్యను పరిష్కరించకుండా, సామాన్య రైతాంగానికి అవసరమైన పరపతి సౌకర్యాలు కలిగించకుండా, ఎరువులు, క్రిమి సంహారపు మందులు, మేలిరకం విత్తనాలు తగినంతగా సప్లయి చేయకుండా అధికోత్పత్తి చేయమనడం హాస్యాస్పదం, అర్థంలేని నినాదం. ప్రభుత్వ నాయకులు ఈ విషయాన్ని ఎంత తొందరగా గమనిస్తే రాష్ట్రానికి, దేశానికి అంత మంచిది.

అధికాహారోత్పత్తిదేశభక్తియుత జాతీయ కర్తవ్యం. విదేశీ సామ్రాజ్య వాదులు, ముఖ్యంగా అమెరికా వత్తిడినుంచి బయట పడటానికి దేశంలో స్వయం పోషకత్వం సాధించటం అవసరం. అధికాహారోత్పత్తికి గల సకల అవకాశాలను పరిశీలించి, అవి అమలులోకి వచ్చేటట్లు రైతుసంఘాలు, కార్యకర్తలు కృషిచేయాలి. వివిధ కాలువలనూ, జిల్లాలలోను ఏయే స్కీములు అమలు జరిగితే ఎంత అధికోత్పత్తికి అవకాశం వుంటో, వివరంగా, తెలుసుకోవాలి. ఆ పథకాల అమలుపై విశాలమైన ఆందోళన కొనసాగిందాలి.

దీనితోపాటు మురుగు కాల్వలు రిపేరు, పంటకాల్వల నిర్మాణం, చెరువులు గట్ల మరమ్మతులు వగైరా కార్యక్రమాలు రైతు సంఘాలు పూనుకోవాలి, కాంట్రాక్టర్లు ముందుకురాని ప్రదేశాలలో అవకాశాన్నిబట్టి రైతు సంఘాలు అట్టి పనుల బాధ్యత తీసుకొని, సకాలంలో పూర్తిచేయాలనికూడ కోరుతున్నాను.

అదనపు పన్నులు

4 వ ప్రణాళికా కాలంలో మొత్తం 3 వేలకోట్ల రూపాయలు అదనపు పన్నుల ద్వారా సేకరించాలని నిర్ణయించబడినదని పేర్కొన్నాం. ఈ మొత్తంలో వెయ్యికోట్ల రూపాయల వరకూ వ్యవసాయక రంగం నుండి సేకరించాలని ప్రణాళికా సంఘం చెబుతోంది.

4 వ ప్రణాళికలో వ్యవసాయంలో పెద్ద యెత్తున అదనపు పెట్టుబడులు పెట్టడం వలన, ఉత్పత్తి పెరగటమే గాక ముఖ్య వ్యావసాయిక వస్తువుల ధరలు గ్యారంటీ చేసినందువల్ల రైతాంగ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని, అదనంగా ఉత్పత్తి అయిన వ్యవసాయాదాయంలో నూటికి 10వంతులయినా భూమిశిస్తు, నీటి తీరువాలు పెంచడం ద్వారా సేకరించాలని చెప్పటం జరుగుతోంది. ఎక్కువ ఆదాయం వచ్చేవారిపై నూటికి ముప్పయి వంతుల వరకూ, స్వల్పాదాయాలు వచ్చేవారి ఆదాయంలో నూటికి 15 వంతులు పన్నులు విధించాలని శ్రీ అశోకమెహతా చెబుతున్నారు.

విస్తారమైన భూములుండి, అమ్మడానికి అదనపు సరుకువున్న పెద్ద కుటుంబాల పరిస్థితి కొంత మెరుగయినా, అసంఖ్యాకులైన పేద, మధ్య తరగతి రైతాంగంయొక్క పరిస్థితి యేమాత్రం మెరుగు కాలేదని అనేక ప్రభుత్వ రిపోర్టులు హెచ్చిస్తున్నాయి. వ్యవసాయ రంగంనుండి వచ్చిన ఆదాయం 6,8 కోట్ల వ్యవసాయ కుటుంబాలమధ్య పంపకం జరుగుతోంది. ఈ ప్రాథమిక సత్యాన్ని గమనించకుండా రైతాంగం అందరిపైనా ఒకే విధంగా పన్నులు విధించడం ఏవిధంగా చూసినా సమర్థనీయంగాదు.

వ్యవసాయకమిషన్ ఏర్పాటు

మూడు ప్రణాళికలు తరువాత రైతాంగం ఆర్థిక పరిస్థితి ఈనాడు ఎలా వున్నద